ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 03 సంచిక -100
మంగళవారం 28 జులై 2026

## గందరగోళం మధ్యే సభ ముందుకు

# పేపర్ లీకేజ్ సవరణ బిల్లు

**పార్లమెంటులో కొనసాగిన ప్రతిష్టంభన - మోడీ, అమిత్ షాల క్షమాపణలకు పట్టు**

**బిల్లును ప్రవేశ పెట్టిన కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ -బిల్లు ప్రాధాన్యం దృష్ట్యా చర్చకు అనుమతించిన స్పీకర్**





**న్యూఢిల్లీ,జూలై 27 (రిపబ్లిక్ న్యూస్):**
పార్లమెంట్ ఉభయసభల్లో గందరగోళం కొనసాగింది. విద్యార్థులపై కేసులు ఎత్తివేత మొదలు, లాఠీఛార్జికి నిరసనగా ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ ఉభయ సభల్లో సభ్యులు ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో ఉభయ సభలు వాయిదా పడ్డాయి. గందరగోళం మధ్యే ప్రభుత్వం పేపర్ లీకేజీల సవరణ బిల్లును లోక్‌సభలో**మిగతా 2లో...**

## ఎల్‌నినోపై అవగాహన

# కల్పించండి

**: సీఎం చంద్రబాబు ఆదేశాలు**



**ఎల్‌నినో ప్రభావంపై రైతుల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్న సీఎం**

**ప్రత్యామ్నాయ పంటలు వేసేలా రైతులను ప్రోత్సహించాలని సూచన**

**ప్రజల అంచనాలకు అనుగుణంగా ఉద్యోగుల పనితీరు మారాలని స్పష్టీకరణ**

**విద్యార్థుల మానసిక ఆరోగ్యం కోసం నిపుణుల సేవలు తీసుకోవాలని ఆదేశం**

**పనితీరుపై క్షేత్రస్థాయి అభిప్రాయాలను అధికారులకు వివరించిన సీఎం**

**అమరావతి,జూలై 27 (రిపబ్లిక్ న్యూస్):**
ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండనుందన్న అంచనాల నేపథ్యంలో, రైతులను అప్రమత్తం చేసి వారికి పూర్తిస్థాయిలో అండగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో ప్రచార **మిగతా 2లో...**

## మళ్లీ ఆందోళన చేపడతాం

**కేంద్రం ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోంది**

**కొనసాగుతున్న పోలీస్ చర్యపై కేంద్రానికి సీజేపీ అల్టిమేటం**



**న్యూఢిలీజూలై 27 (రిపబ్లిక్ న్యూస్):**
కేంద్ర ప్రభుత్వం ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని, అలాగైతే మళ్లీ ఆందోళన చేపడతామని కొనసాగుతున్న పోలీస్ చర్యపై కేంద్రానికి సీజేపీ అల్టిమేటం జారీ చేసింది. విద్యార్థుల నేతృత్వంలో జరిగిన ఆందోళనలో నిరసనకారులను నిర్బంధించడం, అరెస్టు చేయడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, వారికి న్యాయపరమైన మద్దతు అందించడానికి, సాక్ష్యాలను భద్రపరచడానికి చర్యలు తీసుకుంటున్నట్టు సీజేపీ ప్రతినిధులు అశు తోష్ రాంకా, సౌరవ్ దాస్ తెలిపారు. సోమవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్‌తో కలిసి వారు మాట్లాడారు. నిరసనలకు సంబంధించిన అసలైన ఫొటోలు, వీడియోలను ట్యాంపర్-ఎవిడెంట్ సాక్ష్యంగా భద్రపరచడానికి, అలాగే న్యాయ సహాయ బృందాలు వాటిని ఉపయోగించుకోవడాన్ని సులభతరం చేయడానికి **మిగతా 2లో...**

# డీఎస్సీ మీద చర్చిద్దాం రా

## జగన్‌కు మంత్రి లోకేశ్ సవాల్

**టైమ్, డేట్ నువ్వే ఫిక్స్ చెయ్..**

**మేం పారిపోయే టైప్ కాదు భాయ్.. దొంగ చానళ్లు పెట్టింది మేం కాదు**

**లిక్కర్‌లో ఎవరెంత డబ్బు దోచేశారో అదీ చర్చిద్దామన్న మంత్రి**



**విజయవాడ/ కంకిపాడు, జూలై 27 (రిపబ్లిక్ న్యూస్):**
మెగా డీఎస్సీ అంశంలో తనపై, కూటమి ప్రభుత్వంపై బురద చల్లుతున్న వైసీపీ నేతలను, జగన్‌ను విద్యాశాఖ మంత్రి లోకేశ్ నేరుగా సవాల్ చేశారు. "జగన్.. చాలెంజ్ చేస్తున్నా.. బహిరంగ చర్చకు రా.. డీఎస్సీ నిర్వహణపై అసత్య ప్రచారాలు చేస్తున్నారు. టైమ్, డేట్ నువ్వే ఫిక్స్ చెయ్.. లోకేశ్ ఒక్కడే వస్తాడు. డీఎస్సీ మీద చర్చిద్దాం. లిక్కర్‌లో ఎవరెంత డబ్బులు దొబ్బేశారో కూడా చర్చించుకుందాం. మేం పారిపోయే టైప్ కాదు భాయ్. రెండు లక్షల టీచర్ పోస్టులు భర్తీ చేసిన ఘనచరిత్ర మాది. ఐదేళ్ల మీ పాలనలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు. పారదర్శకంగా డీఎస్సీ నిర్వహిస్తే బురద జల్లుతారా? కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నం చేస్తారా? దొంగ చానళ్లు పెట్టి తప్పుడు ప్రచారాలు చేయడం కాదు. రా..వచ్చి కూర్చో. ఇద్దరం డీఎస్సీపై చర్చించుకుందాం. ఓపెన్ ఆఫర్ ఇస్తున్నా" అని లోకేశ్ వ్యాఖ్యానించారు. కృష్ణా జిల్లా కంకిపాడు మండలం పునాదిపాడులో పెనమలూరు నియోజకవర్గ కార్యకర్తలను ఆయన కలుసుకున్నారు. ఈ సమావేశంలో జగన్‌పై మంత్రి నిప్పులు చెరిగారు. "రిజర్వేషన్లను పక్కాగా అమలుచేస్తూ, అత్యంత పారదర్శకంగా 150 రోజుల్లో డీఎస్సీ నిర్వహిస్తే, ఏకంగా 150 కేసులు **మిగతా 2లో...**



## తక్కువ ధరలకే నాణ్యమైన బియ్యం

**ఆగస్ట్ 1 నుంచి రాష్ట్రంలో అమలు**

**డిసప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ వెల్లడి**

**అమరావతి,జూలై 27 (రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుడ్ న్యూస్ చెప్పారు. ఈ ఏడాది ఆగస్టు 1 నుంచి తక్కువ ధరకే నాణ్యమైన బియ్యాన్ని అందించనున్నట్లు తెలిపారు. ఏపీ పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో తక్కువ ధరకే బియ్యం అమ్మకాలు జరగనున్నట్లు పవన్ పేర్కొన్నారు.

## రేపు సి.ఈ.డి.యం నూతన కార్యాలయం ప్రారంభం

**మైనారిటీ యువత సాధికారతే లక్ష్యం**

**-మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్**



2లో.

## విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ఆకలితో ఏ విద్యార్థి ఉండకూడదు**

**ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పథకం ప్రారంభిస్తున్నాం**

**అల్పాహార పథకాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి**



**ఖమ్మం,జూలై 27 (రిపబ్లిక్ న్యూస్)::** తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అల్పాహార పథకాన్ని ఖమ్మం జిల్లాలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ విద్యార్థి కూడా అర్ధాకలితో పాఠశాలకు వెళ్లకూడదన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు.**మిగతా 2లో...**

## హైడ్రా కమిషనర్‌ను తొలగించండి

**పదేపదే కోర్టు ఉల్లంఘనలకు పాల్పడడంపై ఆగ్రహం**

**ఇలాంటి వ్యక్తి అదే పోస్టులో కొనసాగడం సరికాదు**

**లోతుకుంట భూముల వ్యవహారంపై హైకోర్టు విచారణ**

**కోర్టులంటే గౌరవం :క్షమాపణలు కోరిన రంగనాథ్**



**హైదరాబాద్,జూలై 27 (రిపబ్లిక్ న్యూస్):**
హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆయన్ను హైడ్రా కమిషనర్ పోస్టు నుంచి తప్పించాలని సీఎస్‌ను ఆదేశించింది. రంగనాథ్‌పై 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఉన్నాయని ఉన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది **మిగతా 2లో...**

## ఆకివీడు రామాలయ నిర్మాణానికి సుప్రీం ఓకే

**అభ్యంతరాలు లేవంటూ పిటిషన్లు కొట్టివేత**



2లో.

## గందరగోళం మధ్యే సభ ముందుకు

# పేపర్ లీకేజ్ సవరణ బిల్లు

**మొదటిపేజీ తరువాయి**

ప్రవేశ పెట్టింది. దీనిపై మాట్లాడేందుకు స్పీకర్ ఆహ్వానించినా విపక్షాలు ముందుకు రాలేదు. నీట్-యూజీ సహా పలు పోటీ పరీక్షల్లో ప్రశ్నపత్రాల లీకేజీలు, అక్రమాలపై దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వ్యక్తమైన వేళ పరీక్షల భద్రతను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగేసింది. ఇప్పటికే అమల్లో ఉన్న 2024 చట్టాన్ని మరింత కఠినతరం చేస్తూ యాంటీ పేపర్ లీక్(సవరణ) బిల్లును సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. దీనిని ప్రధానమంత్రి కార్యాలయ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ సభ ముందుంచారు. ఈ సవరణల ద్వారా నిందితులకు కఠిన శిక్ష విధించడం సహా వేగవంతమైన దర్యాప్తు, నిర్దిష్ట కాలవ్యవధిలో విచారణ పూర్తయ్యేలా నిబంధనలను రూపొందించారు. ఇకపై ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి, రోజువారీ విచారణల తో కేసులను 90 రోజుల్లో పూర్తిచేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టం ప్రకారం మూడు నుంచి ఐదేళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. కొత్త బిల్లులో దానిని గరిష్ఠంగా పదేళ్లకు పెంచారు. దీంతో పాటు ఇప్పటివరకు గరిష్ఠంగా రూ.10 లక్షలుగా ఉన్న జరిమానా.. నూతన చట్టంలో రూ.10 కోట్లకు పెరగనుంది. ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంపై ఇప్పటివరకు కేంద్ర దర్యాప్తు సంస్థలు విచారణ చేపట్టేవి. కానీ ఇకపై ఇలాంటి అక్రమాలపై స్పెషల్ టాస్క్ ఫోర్స్(ఎస్‌టీఎఫ్) ప్రత్యేక దర్యాప్తు చేపట్టనుంది. ఇప్పటివరకు దర్యాప్తు పూర్తి చేసేందుకు నిర్దిష్ట గడువు ఉండేది కాదు. కొత్త బిల్లు ప్రకారం.. రెండు నెలల్లోనే విచారణ పూర్తిచేయడం తప్పనిసరి కానుంది. పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు కానున్నాయి. రోజువారీ విచారణలో భాగంగా కేసులను మరింత వేగంగా పరిష్కరించనున్నారు. కొత్త బిల్లు ప్రకారం.. కేసు నమోదయ్యాక మూడు నెలల్లో తీర్పును వెలువరించాలి. హైకోర్టులో అప్పీల్ దాఖలు చేసుకునేందుకు 30 రోజుల గడువు నిర్ణయించారు. అప్పీల్‌పై కూడా 90 రోజుల్లోనే తీర్పు ఇవ్వాల్సి ఉంటుంది. పరీక్షల్లో పారదర్శకతను పెంచడం సహా ప్రశ్నపత్రాల లీకేజీలను పూర్తిగా అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల పలుమార్లు చెప్పారు. నయా టెక్నాలజీ ద్వారా పరీక్షల భద్రతను మరింత పటిష్ఠం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచడం సహా సాంకేతిక సంస్కరణలు, దీర్ఘకాలిక నిర్మాణాత్మక మార్పులపై సిఫార్సులు చేసేందుకు నందన్ నీలేకణి ఆధ్వర్యంలో ఆరుగురు సభ్యులతో ఓ ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటుచేసింది కేంద్రం. దీంతో పాటు కేంద్ర విద్యాశాఖ లోనూ మార్పులు చోటుచేసుకున్నాయి. నూతన విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ప్రహ్లాద్ జోషి..
పరీక్షల నిర్వహణలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవస్థను బలోపేతం చేస్తామని చెప్పారు.
కాగా.. పరీక్షల అక్రమాలపై కేంద్రం ఇప్పటికే పాలనాపరమైన చర్యలు ప్రారంభించింది. జాతీయ పరీక్షల సంస్థ(ఎన్‌టీఏ)లో 47 మంది అధికారులను తొలగించినట్లు సమాచారం. అలాగే పరీక్షల నిర్వహణ విధానంలో మార్పులు, ఔట్‌సోర్సింగ్ వ్యవస్థలో సంస్కరణలు, సాంకేతిక భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ నేడు ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. విపక్షాల ఆందోళనల నడుమే ఈ బిల్లు సభ ముందుకు వచ్చింది. అనంతరం లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది. ఈ బిల్లుపై సూచనలను మధ్యాహ్నం ఒంటిగంటల వరకు సమర్పించవచ్చని స్పీకర్ ఓంబిర్లా సభ్యులకు తెలిపారు. అలా సవివర చర్చకు తగిన సమయం ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ బిల్లు ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైందని, దీనిపై చర్చ నుంచి సభ దృష్టి మళ్లకుండా చూడాలని విపక్షాలకు సూచించారు. మరోవైపు, ఈ బిల్లుపై ప్రతిపక్షాలు విమర్శలు వ్యక్తం చేస్తున్నాయి. ఇదంతా పైపై మెరుగు అని మండిపడ్డాయి. అదే సమయంలో ధర్మేంద్ర ప్రధాన్‌కు పార్లమెంట్‌లో ఘన స్వాగతం పలకడాన్ని తప్పుపట్టాయి. జులై 20న 'చలో సంసద్' పేరిట చేపట్టిన నిరసనల్లో విద్యార్థులపై లాఠీఛార్జి చేయడాన్ని ఖండించాయి. దానిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని విపక్ష నేతలు డిమాండ్ చేశారు. నీట్ సహా పలు పరీక్షల పేపర్‌లు లీక్ కావడంతో దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతోన్న సంగతి తెలిసిందే. దాంతో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే కేంద్రం తాజా బిల్లును తీసుకొచ్చింది.

# రేపు సి.ఈ.డి.యం నూతన కార్యాలయం ప్రారంభం

### మైనారిటీ యువత సాధికారతే లక్ష్యం

### -మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్



**అమరావతి, జులై 27 (రిపబ్లిక్ న్యూస్) :**
సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సిఈడియం) – ఏపీ నూతన కార్యాలయ ప్రాంగణం ను మంగళగిరిలోని వడ్డేశ్వరంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభిస్తున్నది.
సి ఈ డి యం నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి మైనారిటీ, న్యాయశాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరై బుధవారం(29వ తేది) ప్రారంభిస్తారు. రాష్ట్రం లోని మైనారిటీ యువత ఉన్నత విద్య, ఉద్యోగ, ఉపాధి ఆకాంక్షలను విజయాలుగా మార్చడమే లక్ష్యంగా సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సిఈడియం) – ఏపీ సేవలు అందించడం జరుగుతుందని మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సిఈడియం ప్రధాన కార్యాలయాన్ని అన్ని రకాల మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్దామని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 1994లో ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ప్రారంభమైన సిఈడియం- ఏపీ అంచలంచెలుగా ఎదిగి మైనారిటీల యువత అభివృద్ధిలో ముఖ్యమైన భాగస్వామ్య భూమిక పోషిస్తున్నదని అన్నారు. ప్రస్తుతం స్మార్ట్ తరగతులు, డిజిటల్ లైబ్రరీ, స్టూడియో సౌలభ్యాలు, సిఈడియం యాప్ తో ఆధునిక సంస్థగా రూపాంతరం చెందిందన్నారు. యు పీ ఎస్ సి,ఏ పీ పీ ఎస్ సి,డి ఎస్ సి , నీట్ తదితర పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందిస్తూ మైనారిటీ యువత విద్య, ఉద్యోగ, ఉపాధి కల్పనలో మార్గదర్శిగా సి ఈ డి యం మారిందని మంత్రిఫరూక్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం ఇటీవల అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన డి ఎస్ సి లో 152 మంది,ఏ పీ పీ ఎస్ సి , పోలీస్ , టెట్ లలో అనేకమంది విజయం సాధించారన్నారు. 2025- 2026 ఎస్ ఎస్ సి ఉర్దూ మీడియం లో 87 శాతం ఉత్తీర్ణత ఫలితాలు వచ్చిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. మైనారిటీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం విప్లవాత్మకమైన ప్రణాళికతతో ముందుకు సాగుతున్నదని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు.

# మళ్లీ ఆందోళన చేపడతాం

**మొదటిపేజీ తరువాయి**

రూపొందించిన 'సాక్షి' అనే వెబ్‌సైట్, అప్లికేషన్‌ను కూడా సీజేపీ ప్రవేశపెట్టింది. విలేకరుల సమావేశంలో సౌరవ్ దాస్ మాట్లాడుతూడ 36 రోజుల ఆందోళనను ఉపసంహరించుకున్న తర్వాత నిరసనకారులు చర్యలను ఎదుర్కోవచ్చనే ఆందోళనల నేపథ్యంలో సీజేపీ.. కపిల్ సిబల్‌తో సంప్రదింపులు జరుపుతూనే ఉందని, ఆయన న్యాయ సలహా కోరిందని తెలిపారు. "మేము కపిల్ సిబల్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ, న్యాయ సలహా కూడా తీసుకున్నాం. 25న మేము నిరసనను విరమించుకున్నప్పుడు, భవిష్యత్తులో ఈ ఉద్యమం సద్దుమణిగిన తర్వాత ప్రభుత్వం నిరసనకారులను లక్ష్యంగా చేసుకోవడం ప్రారంభిస్తుందేమోనని మాకు అనుమానం కలిగింది. ఇది చాలా విశ్వసనీయమైన అనుమానం. ఎందుకంటే ఇతర ప్రధాన నిరసనలలో కూడా ఇదే తరహా వ్యూహాన్ని అనుసరించడం గమనించాం. అక్కడ వ్యక్తులను ప్రత్యేకంగా గుర్తించి, వారిపై తప్పుడు కేసులు బనాయించారు. మొదటి రోజు నుంచే విద్యార్థులందరికీ న్యాయ, వైద్య సహాయం అందించడంతో పాటు, దేశవ్యాప్తంగా వారికి మద్దతు అందేలా న్యాయవాదులతో సమన్వయం కూడా ఏర్పాటు చేశాం" అని ఆయన తెలిపారు.
నిరసనకారులు, సాక్షులు ప్రదర్శనల నుంచి ఫొటోలు, వీడియోలను సాక్ష్యంగా భద్రపరచుకోవడంలో సహాయపడే లక్ష్యంతో 'సాక్షి' అనే వెబ్‌సైట్‌ను సీజేపీ ప్రతినిధులు పరిచయం చేశారు. ఈ ప్లాట్‌ఫారమ్ వినియోగదారులకు అసలైన నిరసన ఫుటేజీని అప్‌లోడ్ చేయడానికి అనుమతిస్తుందన్నారు. ట్యాంపర్-ఎవిడెంట్ రికార్డును సృష్టించడానికి ప్రతి ఫైల్‌కు క్రిప్టోగ్రాఫిక్ ఫింగర్‌ప్రింట్‌ను రూపొందిస్తుందని తెలిపారు. ఆ తర్వాత, హక్కుల ఉల్లంఘన ఆరోపణలను ఎదుర్కొంటున్న నిరసనకారులకు మద్దతు ఇవ్వడానికి, భద్రపరిచిన ఈ మెటీరియల్‌ను ధృవీకరించబడిన న్యాయ సహాయ మార్గాలతో పంచుకోవచ్చని అన్నారు. ఫోన్ స్వాధీనాలు, తొలగించబడిన చాట్‌లు, గడువు ముగిసిన లింక్‌లతో సాక్ష్యాలు మాయం కాకుండా నిరోధించడానికి, అలాగే న్యాయ బృందాలు అసలు ఫుటేజ్‌ను దాని మూలానికి సంబంధించిన స్పష్టమైన రికార్డుతో యాక్సెస్ చేయడానికి సహాయపడటానికి సాక్షిని సృష్టించామని అన్నారు.
విద్యార్థులు, ఇతర నిరసనకారులపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను వెంటనే ఉపసంహరించుకోకపోయినా, అరెస్టయిన వారిని విడుదల చేయకపోయినా తమ సంస్థ నిరసనను పున:ప్రారంభించవచ్చని అశుతోష్ రాంకా హెచ్చరించారు. కేంద్ర మంత్రులు జెపి నడ్డా, జితేంద్ర సింగ్‌లను ఉద్దేశించి మాట్లాడుతూ నిరసనకారులపై ఎలాంటి శిక్షా చర్యలు ఉండవని ప్రభుత్వం ఇచ్చిన హామీని ఉల్లంఘిస్తోందని ఆరోపించారు. బీహార్, పశ్చిమ బెంగాల్‌లలో వందలాది మంది విద్యార్థులను అరెస్టు చేశారని, మరికొందరిని ఢిల్లీ, ఇతర రాష్ట్రాల్లో నిర్బంధిస్తున్నారని, వేధిస్తున్నారని ఆయన వివరించారు. "నిరసనకారులపై పోలీసు చర్యలు తీసుకోకూడదనే ఒప్పందాన్ని పూర్తిగా ఉల్లంఘించడాన్ని మేం గమనిస్తున్నాం. బీహార్, బెంగాల్‌లలో వందలాది మంది విద్యార్థులను అరెస్టు చేశారు. ఢిల్లీ, ఇతర రాష్ట్రాలలో వందలాది మందిపై నిఘా, వేధింపులు జరుగుతున్నాయి. నిరసనకారులకు లాజిస్టిక్స్‌తో మద్దతు ఇస్తున్న వాలంటీర్లను ఢిల్లీలో నిర్బంధించినట్టు పలు నివేదికలు వెలువడుతున్నాయి" అని ఆయన పేర్కొన్నారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే సీజేపీ మళ్లీ నిరసన చేపట్టాల్సి వస్తుందని అన్నారు. "నిరసనకారులపై నమోదైన అన్ని ఎఫ్ఐఆర్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలని, విద్యార్థులను విడుదల చేయాలని, అలాగే మా ఒప్పందానికి అనుగుణంగా ఢిల్లీ పోలీసులు, కేంద్ర దర్యాప్తు సంస్థలు, బీజేపీ మిత్రపక్ష రాష్ట్రాల పోలీసులు భవిష్యత్తులో ఎలాంటి ఎఫ్ఐఆర్‌లూ నమోదు చేయకుండా చూడాలని మేము డిమాండ్ చేస్తున్నాం. అలా చేయడంలో విఫలమైతే, మేం మళ్లీ నిరసనకే పరిమితం కావాల్సి వస్తుంది" అని తెలిపారు. చట్టపరమైన కేసులకు సంబంధించిన లిఖితపూర్వక ఒప్పందాన్ని, కేంద్ర ప్రభుత్వంతో ఏకీభవించిన కాలపరిమితులను రేపటిలోగా మాతో పంచుకోవాలని కూడా మేము డిమాండ్ చేస్తున్నామని చెప్పారు.

# విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి**

రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఆరోగ్యకరమైన అల్పాహారం అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని భట్టి పేర్కొన్నారు. ఖాళీ కడుపుతో పాఠశాలకు వచ్చే విద్యార్థులు పాఠాలపై ఏకాగ్రత చూపలేకపోతున్నారని, వారి అభ్యాస సామర్థ్యాన్ని పెంచడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. సహజ వనరులు ఎంత ముఖ్యమో, మానవ వనరులు కూడా అంతే ముఖ్యమని పేర్కొన్న డిప్యూటీ సీఎం.. మానవ వనరుల అభివృద్ధిపై పెట్టుబడి పెడితేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 22 లక్షల మంది విద్యార్థులకు ప్రతిరోజూ అల్పాహారం అందించడం చిన్న విషయం కాదని, ఇది దేశంలోనే కాక ప్రపంచ స్థాయిలో కూడా అరుదైన కార్యక్రమమని వ్యాఖ్యానించారు. ఈ పథకాన్ని రాబోయే మూడు నెలల్లో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు విస్తరిస్తామని తెలిపారు. విద్యార్థులకు వారంలో మూడు రోజులు పాలు, మరో మూడు రోజులు రాగి జావ అందించేలా మెనూను రూపొందించామని వెల్లడించారు. పాలన అంటే అధికారం చెలాయించడం కాదని.. ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే నిజమైన పాలన అని భట్టి విక్రమార్క అన్నారు. ఇందిరమ్మ ఇళ్లను లబ్దిదారులకు అందించిన సమయంలో వారి కళ్లలో కనిపించిన ఆనందమే ప్రభుత్వ పనితీరుకు నిజమైన గుర్తింపు అన్నారు. మధిర ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వాటిని పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలను ఇప్పుడు అమలు చేస్తున్నామని చెప్పారు. రైతుల ఖాతాల్లో తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్లు రైతు భరోసా నిధులు జమ చేశామని, మహిళలకు ప్రతి ఏడాది రూ.20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని వెల్లడించారు. అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద చికిత్స పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఉచితాలుగా అభివర్ణించడం సరైంది కాదని.. అలా మాట్లాడేవారు పూర్తి అవగాహన లేకుండా వ్యాఖ్యానిస్తున్నారని భట్టి విమర్శించారు. మధిర ప్రజలు తనను గెలిపించడంతోనే కాంగ్రెస్ పార్టీ తనకు డిప్యూటీ సీఎం బాధ్యతలు అప్పగించిందని వారికి కృతజ్ఞతలు తెలిపారు. అల్పాహార పథకం కేవలం మధిర నియోజకవర్గానికే పరిమితం కాదని, తెలంగాణలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో దశలవారీగా అమలు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# హైడ్రా కమిషనర్‌ను తొలగించండి

**మొదటిపేజీ తరువాయి**

కోర్టులను ఆశ్రయించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని పేర్కొంది. ఉన్నతాధికారిగా ఉన్న రంగనాథ్.. కోర్టు ఉత్తర్వులను ఇన్నిసార్లు ధిక్కరించడం సరికాదని ఆక్షేపించింది. మల్కాజిగిరి పరిధిలోని లోతుకుంట భూములకు సంబంధించి గతంలో ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను హైడ్రా ఉల్లంఘించిందంటూ శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు ఆదేశాలు ఉన్నా.. ఫెన్సింగ్‌ను హైడ్రా సిబ్బంది తొలగించారని పేర్కొంది. ఒకే పిటిషన్‌కు సంబంధించి పలుమార్లు కోర్టు ఉత్తర్వులను హైడ్రా కమిషనర్ ధిక్కరించడం నేరమని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో కోర్టుకు ఆయన హాజరుకావాలని ఆదేశించింది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ జోక్యం చేసుకుని దీనిపై పూర్తిస్థాయిలో అఫిడవిట్ దాఖలు చేస్తామని తెలిపారు. అఫిడవిట్‌లో రంగనాథ్ క్షమాపణ కోరారు. కోర్టుల పట్ల పూర్తిస్థాయి నమ్మకముందని పేర్కొన్నారు. లోతుకుంట సర్వే నంబర్ 1, 2లో ఉన్న 40 ఎకరాల భూమిలోకి వెళ్లలేదని తెలిపారు. దీనిపై స్పందించిన హైకోర్టు.. రంగనాథ్‌పై 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఉన్నాయని, దీనికి కారణమేంటని ప్రభుత్వం తరఫు న్యాయవాదిని ప్రశ్నించింది. ఈ క్రమంలో రంగనాథ్‌ను తొలగించాలని పేర్కొంటూ.. ఆయన స్థానంలో మరొకరిని నియమించాలని ఆదేశించింది. లోతుకుంట భూముల వ్యవహారానికి సంబంధించి తెలంగాణ హైకోర్టులో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసు విచారణ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాలంటూ.. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేసింది. సెక్రటరీ ర్యాంక్ స్థానంలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని ధర్మాసనం పేర్కొంది. అర్హత కలిగిన అధికారిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని హైకోర్టు సూచించింది. 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లపై ఆగ్రహం వ్యక్తం చేసిన న్యాయస్థానం.. లోతుకుంట ప్రైవేటు భూములపై హైడ్రా జోక్యాన్ని తప్పుబట్టింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగితే రూల్ ఆఫ్ లా తప్పుతుందని పేర్కొంది. ఇన్ని ఉల్లంఘనలకు పాల్పడుతున్న అధికారిని ఇంకా అదే పోస్టులో కొనసాగించడం సరికాదని.. రంగనాథ్‌ను తొలగించడం తప్ప మరో ఆప్షన్ లేదని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ కేసు విచారణ సందర్భంగా హైకోర్టుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షమాపణలు తెలిపారు. కోర్టులు, న్యాయ వ్యవస్థపై తనకు ఎంతో నమ్మకం ఉందని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. అలాగే లోతుకుంట సర్వే నంబర్లు 1, 2 పరిధిలోని 40 ఎకరాల భూమిలోకి హైడ్రా బృందం వెళ్లలేదని కోర్టుకు వివరించారు. ఈ విషయంలో పిటిషనర్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని కూడా రంగనాథ్ తన అఫిడవిట్‌లో తెలిపారు.

# డీఎస్సీ మీద చర్చిద్దాం రా

**మొదటిపేజీ తరువాయి**

వేసి అడ్డుకోవాలని చూశారు. ఆ కేసులన్నీ కోర్టులు కొట్టివేశాయి. విధ్వంసం, బూతులు మాట్లాడటం, బాబాయిని గొడ్డలితో లేపేయడం, తల్లిని, చెల్లిని ఇంట్లోంచి తరిమేయడం గొడ్డలి పార్టీ విధానం. జగన్‌కు 'క్రెడిట్ చోరీ డిజార్డర్' అనే మానసిక రుగ్మత ఉంది.
కూటమి ప్రభుత్వం రేయింబవళ్లు కష్టపడి తెచ్చిన ఆర్సెలార్ మిత్తల్, గూగుల్, రాయల్ ఎన్‌ఫీల్డ్ పరిశ్రమలను తానే తె చ్చానని చెప్పుకోవడం ఆయనకున్న జబ్బు లక్షణం" అని మంత్రి తెలిపారు. ఆదిత్య బిర్లా యాజమాన్యంతో మాట్లాడి స్టీల్ ప్లాంట్ తాను తీసుకురాగా, జగన్ ప్రెస్‌మీట్ పెట్టి అబద్ధాలు మాట్లాడారని అన్నారు. ప్లాంట్ ఒడిస్సా వెళ్లిపోతుంటే తాము పట్టుకొచ్చి సుబ్బారెడ్డితో శంకుస్థాపన చేయించామని చెబుతున్నారు. మన పార్టీకి మంచి సిద్ధాంతాలు ఉన్నాయి. గొడ్డలి పార్టీకి సిద్ధాంతమే లేదని ఎద్దేవా చేశారు.

# ఎల్‌నినోపై అవగాహన కల్పించండి

**మొదటిపేజీ తరువాయి**

కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సోమవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి ఆయన వివిధ శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. "ఎల్‌నినో వల్ల ఎదురయ్యే పరిణామాలను రైతులకు స్పష్టంగా వివరించాలి. ఏ ప్రాంతంలో ఏ పంటలు వేయాలో సూచిస్తూ, వారిని ప్రత్యామ్నాయ సాగు వైపు ప్రోత్సహించాలి. దీనికోసం ఒక క్యాంపెయిన్ మోడ్‌లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. పంటల బీమా యాక్షన్ ప్లాన్‌ను సమర్థవంతంగా అమలు చేయాలి" అని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు ప్రజల ఆలోచనలకు అనుగుణంగా మారాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ సేవలు అందడంలో కొంత అంతరం కనిపిస్తోందని అన్నారు. ఇటీవల ఆలూరు నియోజకవర్గ పర్యటనలో ఉద్యోగుల పనితీరుపై ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాలను ఆయన అధికారుల వద్ద ప్రస్తావించారు. క్షేత్రస్థాయిలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, దానికి తగ్గట్టుగా ఉద్యోగులు పనిచేయాలని హితవు పలికారు. రంపచోడవరం విద్యార్థిని శివాని ఆత్మహత్య ఘటనపై సీఎం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చదువులో టాపర్‌గా ఉన్న విద్యార్థిని చనిపోవడం బాధాకరమని అన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. విద్యార్థుల మానసిక పరిస్థితిని అంచనా వేసేందుకు సైకో మెట్రిక్ టెస్టులు నిర్వహించాలన్న విద్యాశాఖ ఆదేశాలను వెంటనే అమలు చేయాలని సూచించారు. ఇందుకోసం నిపుణుల సేవలు తీసుకోవడంతో పాటు, ఉపాధ్యాయులకు కూడా అవసరమైన శిక్షణ ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తక్కువ ధరలకే నాణ్యమైన బియ్యం

**మొదటిపేజీ తరువాయి**

బీపీటీ బియ్యం కేజీ రూ.52, పచ్చి బియ్యం కేజీ రూ.50కి అందజేయడంతో సామాన్యులకు ఊరట లభించనుందని తెలిపారు. ఏపీ ప్రజలకు అండగా ఉండేందుకే కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు డిప్యూటీ సీఎంవో కార్యాలయం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. 'కూటమి ప్రభుత్వం సామాన్యుడికి అండగా నిలుస్తుందని చాటి చెప్పేలా ఏపీ పౌర సరఫరాల శాఖ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా. బహిరంగ మార్కెట్‌లో పెరుగుతున్న బియ్యం ధరల నుంచి సామాన్యులకు సాంత్వన చేకూర్చేలా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో తక్కువ ధరకే బియ్యం అమ్మకాలు చేపట్టడం హర్షణీయం. ఆగస్టు 1 నుంచి ఏపీలోని 130 రైతుబజార్లు, 500 రైస్ మిల్లర్ల ప్రత్యేక కౌంటర్లలో బియ్యం అందుబాటులో ఉంచేలా ఏర్పాట్లు చేశారు. బీపీటీ సూపర్ ÷న్ బియ్యం కేజీ రూ.52కు, గ్రేడ్-1 పచ్చి బియ్యం కేజీ రూ.50కి అందించనున్నారు మంత్రి నాదెండ్ల మనోహర్. సామాన్యులపై ధరల భారం పడకుండా కూటమి ప్రభుత్వం తరపున ఆయన ప్రత్యేకంగా చొరవ తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నా. బహిరంగ మార్కెట్ ధరలను సమీక్షించి, మిల్లర్లతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉండేలా ధరలను నిర్ణయించాం. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ పాలనాపరమైన నిర్ణయం సామాన్య ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గిస్తుందని విశ్వసిస్తున్నా' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# ఆకివీడు రామాలయ నిర్మాణానికి సుప్రీం ఓకే

### అభ్యంతరాలు లేవంటూ పిటిషన్లు కొట్టివేత

**న్యూఢిల్లీ,జూలై 27 (రిపబ్లిక్ న్యూస్):**పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడులో రామాలయ నిర్మాణానికి దేశ అత్యున్నత నాయస్థానం సుప్రీంకోర్టు ఆమోదముద్ర వేసింది. ఆలయ నిర్మాణాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేస్తూ సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ వివాదానికి సంబంధించి గతంలో జిల్లా కలెక్టర్ జారీ చేసిన నిరభ్యంతర పత్రం చట్టబద్ధమైనదేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రభుత్వ స్థలంలో నిబంధనలకు లోబడి ఆలయ నిర్మాణం చేపట్టడంలో ఎలాంటి తప్పులేదని వ్యాఖ్యానించింది. ఆలయ నిర్మాణానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌లో ఎలాంటి సత్యాలు లేవని పేర్కొంటూ కోర్టు దానిని త్రోసిపుచ్చింది.
స్థానిక జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఎన్‌ఓసీ సరైనదేనని, దాంట్లో ఎలాంటి చట్ట ఉల్లంఘన జరగలేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. నిబంధనల ప్రకారం ప్రభుత్వ స్థలంలో రామాలయాన్ని నిర్మించడంలో ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ గ్రీన్ సిగ్నల్‌తో ఆకివీడులో రామాలయ నిర్మాణానికి మార్గం సుగమమైంది. అత్యున్నత న్యాయస్థానం తీర్పు పట్ల స్థానిక ప్రజలు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణ రాజు సుప్రీం కోర్టు తీర్పు పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ధర్మం గెలిచింది! శ్రీ రాముడు గెలిచాడు!! జై శ్రీ రామ్! అంటూ ఆయన తన ఎక్స్ ఖాతాలో స్పందించారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No /2023/87888
మంగళవారం 28 జులై 2026

# థాయిలాండ్ ఇంటర్న్ షిప్ కు ఆర్జీఎం విద్యార్థుల ఎంపిక..!




**పాణ్యం, ప్రతినిధి జులై, 27 (ప్రజా రిపబ్లిక్ న్యూస్).** మండలంలోని ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు థాయిలాండ్ లోని ఏఐటి ప్రతిష్టాత్మక ఇంటర్న్ షిప్ కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఏఐసిటిఈ ఎడ్యు సిల్ఫ్ సంయుక్తంగా నిర్వహించిన కఠినమైన ఎంపిక ప్రక్రియలో నెగ్గి గ్రామీణ నేపథ్యం ఉన్న ఆరు మంది ప్రతిభావంతులైన విద్యార్థులు జి.మహేంద్ర నాథ్ రెడ్డి (సిఎస్సి), ఎస్ అబ్దుల్ కలాం (సివిల్) ఎస్.మెహేక్ అంజుమ్ (ఈ సిఈ), జి.నిత్యశ్రీ (సిఎస్ఈ డేటా సైన్స్), ఎం అమర్ (సి ఎస్ఈ, ఏఐఎంఎల్), సోముల నాగవర్ధన్ రెడ్డి(మెకానికల్)లో థాయిలాండ్ లోని బ్యాంకాక్ లో గల ప్రపంచ ప్రఖ్యాత ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఏఐటి) లో ఇంటర్న్ షిప్ కు ఎంపికయ్యారన్నారు. ఈ అంతర్జాతీయ శిక్షణ కార్యక్రమం ఈనెల 27 నుంచి ఆగస్టు 9వ తేదీ వరకు కొనసాగుతుందన్నారుఈ శిక్షణ ద్వారా విద్యార్థుల భవిష్యత్తు ఎంతో కీలకమవుతుందన్నారు. ఏఐటి శిక్షణ ద్వారా విద్యార్థులు కేవలం పుస్తక పరిజ్ఞానానికే పరిమితం కాకుండా గ్లోబల్ ప్రాజెక్టులు, లైవ్ వర్కింగ్ ఎన్విరాన్మెంట్ పై ప్రత్యక్ష అనుభవాన్ని సాధిస్తారన్నారు. అత్యాధునిక సాంకేతికతలపై పట్టు సాధిస్తారన్నారు. ఉత్తమ ఉద్యోగ అవకాశాలు పొందడమే గాక సాఫ్ట్ సిల్ఫ్ సంస్కృతులపై అవగాహన కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ డాక్టర్ ఎం.శాంతి రాముడు, ఎండి శివరాం కళాశాల డైరెక్టర్ అశోక్ కుమార్, హెచ్ ఓ డి డాక్టర్ సుబ్బారెడ్డి, అధ్యాపక బృందం అభినందించారు.

# దైవందిన్నె గ్రామంలో తాగునీటి కొరతతో ప్రజల అవస్థలు



**ఎమ్మిగనూరు, జూలై 27, (ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**ఎమ్మిగనూరు మండలంలోని దైవందిన్నె గ్రామంలో తీవ్రమైన తాగునీటి కొరత నెలకొంది. గత పది రోజులుగా అలవాల చెరువు నుంచి గ్రామానికి రావాల్సిన తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్రామంలో సుమారు 450 ఇళ్లు, 5,000 మంది ఓటర్లు ఉన్నప్పటికీ, తాగునీటి సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఇంటి అవసరాలకు మాత్రమే బోర్ నీటిని వినియోగిస్తున్నామని, తాగునీటికి ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.అలాగే పశువులకు నీరు పట్టడం, బట్టలు ఉతకడం వంటి అవసరాలకు సమీపంలోని వంక నీటిని వినియోగిస్తున్నామని గ్రామస్తులు తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అలవాల చెరువు నుంచి తాగునీటి సరఫరాను పునరుద్ధరించి, గ్రామ ప్రజల సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

# నగరడోన గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం







**చిప్పగిరి, జూలై,27,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండలం నగరడోన గ్రామంలో సోమవారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం మండల కన్వీనర్ కొండా పురుషోత్తం, సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు, మండల కన్వీనర్ మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, వైకుంఠం శివప్రసాద్ ఆదేశాల మేరకే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు మహిళలు రైతులు యువతకు లబ్ధి చేకూర్చేలా సంక్షేమ పథకాలను సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తున్నామని, పేద ప్రజలకు తక్కువ ధరకే భోజనం అందించే లక్ష్యంతో అన్న క్యాంటీన్లు ప్రారంభించామని, రెండేళ్ల పాలనలోని విజయాలు అభివృద్ధికి ప్రజలకు వివరించడానికి 45 రోజులు పాటు ఈ ప్రజా చైతన్య కార్యక్రమం జరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో సొట్టన్న గారి నాగార్జున, గొల్ల రామకృష్ణ, పంపాపతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# జలధార విజయానికి కృషి చేసిన అధికార బృందానికి కలెక్టర్ అభినందనలు

**ప్రధాని ప్రశంసలు సమిష్టి కృషికి దక్కిన గౌరవం**

**జల సంరక్షణలో నంద్యాల ఆదర్శం.. అధికారులను అభినందించిన కలెక్టర్ రాజకుమారి గణియా**








**నంద్యాల బ్యూరో, జూలై 27 (రిపబ్లిక్ న్యూస్):** జల సంరక్షణలో నంద్యాల జిల్లా సాధించిన విశిష్ట విజయానికి కృషి చేసిన జలదార బృందాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అభినందించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో "క్యాచ్ ది రైన్" కార్యక్రమంలో నంద్యాల జిల్లా పనితీరును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రత్యేకంగా ప్రశంసించడంపై సంబంధిత అధికారులు కలెక్టర్ ను అభినందించారు. ఈ సందర్భంగా కార్యక్రమం విజయవంతం కావడంలో కీలకపాత్ర పోషించిన డీడబ్ల్యూఎంఏ పీడీ సూర్య నారాయణ, మైనర్ ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు, వాటర్ రిసోర్సెస్ ఎస్ఈ శంకర్ రెడ్డి , గ్రౌండ్ వాటర్ డీడీ రఘురామ్ తో పాటు సంబంధిత అధికారులను కలెక్టర్, ఆర్డీఓ విశ్వనాథ్, జిల్లా యంత్రాంగం తరపున ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జల సంరక్షణలో తమ కృషికి మన్ కీ బాత్ కార్యక్రమంలో గుర్తింపు లభించడం విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ లీలావతి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఉపాధి కల్పనాధికారి సోమశివారెడ్డి, డిఎల్డిఓ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ ఛాంబర్లో జలధార బృందం అధికారులు ఆయనను కలిసి శాలువా, మొమెంటో తో అభినందనలు తెలిపారు.

# ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

**వరి, మొక్కజొన్నకు బదులుగా తక్కువ నీటితో పండే పంటలను ప్రోత్సహించాలి**

**పంటల బీమా నమోదు, జల్లి సాగు విధానంపై విస్తృత అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




**నంద్యాల బ్యూరో, జూలై 27 (రిపబ్లిక్ న్యూస్):** ప్రస్తుత వ్యవసాయ సీజన్లో ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించేలా వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టి విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాలులో అర్జీల స్వీకరణ అనంతరం వివిధ అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డిఆర్ఓ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, వాతావరణ శాస్త్రవేత్తల అంచనాల ప్రకారం ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్నారు. ఒకవేళ వర్షాలు కురిసినా, ఆ తర్వాత 15 నుంచి 20 రోజుల పాటు పొడి వాతావరణం, అధిక ఉష్ణోగ్రతలు కొనసాగే పరిస్థితులు ఉండే అవకాశమున్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించేలా వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టి విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎల్ నినో ప్రభావంతో భూగర్భ జలాలు మరింత తగ్గిపోవడంతో తాగునీటి సరఫరా, పశువులకు నీరు, పచ్చిమేత అందుబాటుపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే శ్రీశైలం జలాశయంలో నీటి లభ్యత ఆందోళనకర స్థాయిలో ఉన్న నేపథ్యంలో నీటి వినియోగంలో ప్రతి ఒక్కరూ పొదుపు పాటించాలని కలెక్టర్ సూచించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధిక నీటి అవసరం ఉన్న వరి, మొక్కజొన్న వంటి పంటలను సాగు చేయకుండా రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. వాటికి బదులుగా తక్కువ తేమతో సాగు చేయగల కంది, మినుము, పెసర, బాజ్రా (సజ్జ), కొర్రలు, ఆముదం, జొన్న వంటి ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలతో సంప్రదించి, నేల స్వభావాన్ని శాస్త్రీయంగా పరిశీలించిన అనంతరం మండలాల వారీగా అనువైన ప్రత్యామ్నాయ పంటల వివరాలతో కూడిన కరపత్రాలను కూడా రైతులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు కలెక్టర్ తెలిపారు. పంటల బీమా నమోదు గడువు జులై 31 వరకు ఉన్నందున అర్హులైన ప్రతి రైతు తప్పనిసరిగా పంటల బీమా చేయించుకునేలా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాలను ఎదుర్కోవడంలో పంటల బీమా రైతులకు కీలక భరోసాగా నిలుస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా సాధారణ పంటల సాగుకు అనుకూల పరిస్థితులు లేకపోతే ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ విధానాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలని సూచించారు. ఈ విధానంలో సుమారు 30 రకాల విత్తనాలతో కూడిన ప్రత్యేక విత్తన ప్యాకెట్లను జల్లి సాగు చేయడం ద్వారా పశువులకు అవసరమైన మేత లభించడంతో పాటు భూమి తేమను కూడా పరిరక్షించే అవకాశం ఉంటుందని కలెక్టర్ వివరించారు. రెవెన్యూ, వ్యవసాయం, జలవనరులు, ఉద్యానవనం, పశుసంవర్ధక, మత్స్యశాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ రైతులకు శాస్త్రీయ సలహాలు, అవసరమైన మార్గదర్శకాలు, పూర్తి సహకారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైతులు వాతావరణ పరిస్థితులను నిరంతరం గమనిస్తూ, అధికారుల సూచనలు, వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలను అనుసరించి పంటల ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

# తాగునీటి సమస్యల పరిష్కారానికి అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలి

**నీటి సమస్యలపై అధికారులు అప్రమత్తంగా ఉండి తక్షణ చర్యలు చేపట్టాలి**

**పనితీరు సూచికలు, ఐ జి ఓ టి కోర్సులు, 'మన మిత్ర' వినియోగంలో పురోగతి సాధించాలి**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**



**నంద్యాల బ్యూరో, జూలై 27 రిపబ్లిక్ న్యూస్** ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజలకు తగిన తాగునీటి వసతులు కల్పించేందుకు అత్యంత ప్రాధాన్యతతో అవసరమైన పనులను వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో అర్జీల స్వీకరణ అనంతరం వివిధ అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డిఆర్ఓ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో సర్పంచులు లేని నేపథ్యంలో ప్రత్యేక అధికారులే పూర్తి బాధ్యతతో వ్యవహరించి గ్రామాల్లో తాగునీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. గ్రామ పంచాయతీలకు అందుబాటులో ఉన్న నిధులను ముందుగా తాగునీటి సదుపాయాల కల్పనకే వినియోగించాలని, బోర్‌వెల్ల ఏర్పాటు, పైప్‌లైన్ మరమ్మతులు, ప్రత్యామ్నాయ నీటి వనరుల అభివృద్ధి వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నీటి సమస్య కొనసాగుతున్న సమయంలో సీసీ రోడ్లు, డ్రైనేజీల వంటి ఇతర అభివృద్ధి పనులకు నిధులు వినియోగించరాదని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో ఉన్న నీటి వనరులు మరో 10, 15 లేదా 30 రోజులకు సరిపోతాయా అనే అంశంపై అధికారులు స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ పరిస్థితులను అంచనా వేయాలని ఆదేశించారు. నీటి లభ్యతపై ముందస్తు ప్రణాళిక రూపొందించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి సమస్య ఉన్న 42 గ్రామాలకు సంబంధించి ఎస్సీ ఆర్‌డబ్ల్యూఎస్, డీపీఓ శాఖల ద్వారా చేపట్టే పనులను పరిశీలించి పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తామన్నారు. తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిన సందర్భంలో వెంటనే అమలు చేయడానికి ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళిక (బి-ప్లాన్) సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అధికారి తమ ఆధ్వర్యంలో పనిచేస్తున్న సిబ్బంది ఐ జి ఓ టి ఆన్‌లైన్ శిక్షణా కోర్సులను సకాలంలో పూర్తిచేస్తున్నారో లేదో నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణా కోర్సుల ద్వారా అధికారులు, సిబ్బందికి వివిధ అంశాలపై మెరుగైన అవగాహన పెంపొందడంతో పాటు,5 ప్రభుత్వ సేవల అమలు మరింత సమర్థవంతంగా సాగి జిల్లా పనితీరు కూడా గణనీయంగా మెరుగుపడుతుందని ఆమె తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల కు సంబంధించిన సమాచారాన్ని నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే, ప్రభుత్వ 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ సేవలను గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రజలకు చేరవేసి, వాటి వినియోగాన్ని పెంపొందించేలా సమన్వయంతో పనిచేసి జిల్లాను రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా నిలబెట్టేందుకు ప్రతి అధికారి కృషి చేయాలని సూచించారు.

# మహానంది రోడ్డులోని 30 ఎం.ఎల్.డి తాగునీటి శుద్ధీకరణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ , జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ

**పట్టణ ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం**

**ప్లాంట్ నిర్వహణ, శుద్ధీకరణ ప్రక్రియలను నిశితంగా పరిశీలించిన మంత్రి, కలెక్టర్**



**నంద్యాల బ్యూరో, జులై 27 (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల పట్టణ ప్రజల ఆరోగ్య భద్రత, నాణ్యమైన తాగునీటి సరఫరాపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని . ఇందులో భాగంగా సోమవారం నంద్యాల మహానంది రోడ్డులో గల అమృత్ పథకం కింద నిర్మించిన 30 ఎం.ఎల్.డి తాగునీటి శుద్ధీకరణ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖామాత్యులు ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గనియా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ ఆకస్మిక తనిఖీలో భాగంగా మంత్రి మరియు కలెక్టర్ గారు ప్లాంట్‌లోని ప్రతి విభాగాన్ని నిశితంగా పరిశీలించారు. నీటి శుద్ధీకరణ (ఫిల్ట్రేషన్) ప్రక్రియ జరుగుతున్న తీరును, క్లోరినేషన్ విధానాన్ని మరియు ప్లాంట్ నిర్వహణ రిజిస్టర్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పట్టణ ప్రజలకు సరఫరా అవుతున్న తాగునీరు పూర్తిగా స్వచ్ఛంగా, సురక్షితంగా ఉండేలా ప్రతిరోజూ ల్యాబ్ పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. శుద్ధీకరణ కేంద్రం ప్రాంగణంతో పాటు నీటి నిల్వ ట్యాంకులను నిరంతరం శుభ్రంగా ఉంచాలని, ఎక్కడా కాలుష్యానికి తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా తాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రజల నుండి వచ్చే నీటి సమస్యల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజారోగ్యానికి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని, తాగునీటి సరఫరా విషయంలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని హెచ్చరించారు. నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఎమ్మార్వో శ్రీనివాసులు, గుర్రప్ప, ప్రజారోగ్య మరియు పురపాలక సాంకేతిక శాఖ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జేసీ వేధింపులపై ఎస్పీకి ఫిర్యాదు

**స్థానిక ఎన్నికల నేపథ్యంలో వైసీపీ నేతలపై టార్గెట్**



**అనంతపురం క్రైమ్, జూలై 27,(రిపబ్లిక్ న్యూస్):** తాడిపత్రిలో గత రెండేళ్లుగా టీడీపీ నేత, ఎమ్మెల్సీ జేసీ ప్రభాకర్ రెడ్డి అనుచరుల దాడులు, వేధింపులపై జిల్లా ఎస్పీ కార్యాలయంలోని ప్రజావాణి (గ్రీవెన్స్)లో ఫిర్యాదు చేసినట్లు తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కుమారుడు హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు. సోమవారం అనంతపురంలోని ఎస్పీ కార్యాలయంలో వైసీపీ నాయకులతో కలిసి ఆయన ఫిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. తాడిపత్రిలో 24 మంది వైసీపీ నాయకులను లక్ష్యంగా చేసుకుని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తాడిపత్రికి రావాలని సవాల్ విసురుతూ, వచ్చిన తర్వాత పోలీసుల ద్వారా అడ్డుకుంటున్నారని విమర్శించారు. తాము మాత్రం పోలీసుల ఆదేశాలను గౌరవిస్తున్నామని చెప్పారు. ఈ వ్యవహారంపై పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

వైసీపీ నాయకుడు కందిగోకుల మురళి మాట్లాడుతూ.. రాష్ట్రంలో టీడీపీ పాలసీ ఒకలా ఉంటే, తాడిపత్రిలో మాత్రం మరోలా అమలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ప్రత్యర్థుల ఇళ్లలోకి చొరబడి విధ్వంసానికి పాల్పడటం, ఆస్తులను ధ్వంసం చేయడం సరైన రాజకీయమా అని నిలదీశారు. తమ ఇంట్లోకి చొరబడి బంగారం, వెండి వస్తువులు తీసుకెళ్లారని ఆరోపించారు. తాము మాత్రం ఎవరి ఇంట్లోకి వెళ్లి ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని పేర్కొన్నారు.తాడిపత్రి మున్సిపాలిటీ అభివృద్ధి, అవినీతి అంశాలపై బహిరంగ చర్చకు సిద్ధమని మురళి సవాల్ విసిరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ పోటీ చేయకుండా అడ్డుకునేందుకు జేసీ ప్రభాకర్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తాము పేర్కొన్న 24 మంది వైసీపీ నాయకుల్లో ఎవరూ ఎలాంటి తప్పు చేయలేదని స్పష్టం చేశారు. తాడిపత్రిలో ప్రశాంత వాతావరణంలో మంచి రాజకీయాలు జరగాలని ఆకాంక్షించారు.

# ఆకస్మికంగా టిడ్కో గృహాలను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్




**నంద్యాల బ్యూరో, జులై 27 (రిపబ్లిక్ న్యూస్):**
ఏపీ టిడ్కో గృహ నిర్మాణాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ నంద్యాల పట్టణంలోని వైఎస్ఆర్ నగర్‌లో నిర్మాణంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ టిడ్కో గృహాలను జిల్లా జాయింట్ కలెక్టర్ గారు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గృహాల నిర్మాణ పనుల పురోగతి, మౌలిక సదుపాయాల కల్పన, తాగునీరు, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ తదితర ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.



నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేసి, లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పరిశీలనలో ఏపీ టిడ్కో డిప్యూటీ ఇంజనీర్, మున్సిపల్ కమిషనర్ శేషన్న, నంద్యాల అర్బన్ తహసీల్దార్ శ్రీనివాసులు తదితర అధికారులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన -ఎస్సై సి.వెంకట నరసింహులు





**చిప్పగిరి, జూలై, 27,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి, బెల్డోన గ్రామంలో సోమవారం చిప్పగిరి ఎస్సై సి.వెంకట నరసింహులు ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మహిళల భద్రత, ఐవీవిఆర్ ఫ్రాడ్ కాల్స్, రోడ్డు భద్రత నియమాలు, బాల్యవివాహాల నిరోధం ,ఆన్లైన్ మోసాలకు తక్షణమే తెలియజేయడానికి 1930 సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ ఉపయోగించడం వంటి వాటిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామాల ప్రజలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బ్యాడ్మింటన్ మ్యాచ్‌లో ఓటమిని జీర్ణించుకోలేక బహిరంగ ప్రదేశంలో లైసెన్స్డ్ రివాల్వర్‌తో కాల్పులు



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 27)**
బ్యాడ్మింటన్ మ్యాచ్‌లో ఓటమిని జీర్ణించుకోలేక బహిరంగ ప్రదేశంలో లైసెన్స్డ్ రివాల్వర్‌తో కాల్పులు జరిపి ప్రజల్లో భయాందోళనలకు గురిచేసిన వ్యక్తిని కర్నూలు 3 టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కర్నూలు నగరంలోని అశోక్‌నగర్‌కు చెందిన శ్రీపతి కౌశిక్ (46) జూలై 26న నిర్వహించిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో అనన్య గ్రూప్ ఆఫ్ ఇంటీరియర్స్ స్మాషర్స్ జట్టు తరపున సెమీ ఫైనల్ మ్యాచ్ ఆడాడు. ఆ మ్యాచ్‌లో 'అలి రాయల్ ఛాలెంజర్స్' జట్టు చేతిలో ఓడిపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. మ్యాచ్ అనంతరం కొందరు ఆటగాళ్లు, ప్రేక్షకులు తన ఓటమిపై హేళనగా నవ్వుతున్నారనే భావనతో అవమానంగా భావించి ఇంటికి వెళ్లిపోయాడు.అయితే ఓటమి బాధను తట్టుకోలేక అదే రోజు రాత్రి సుమారు 7 గంటల సమయంలో కర్నూలులోని వీఆర్ఎన్ బ్యాడ్మింటన్ అకాడమీ సమీపానికి చేరుకుని తన లైసెన్స్డ్ రివాల్వర్‌తో సీసీ రోడ్డుపై మూడు రౌండ్లు కాల్పులు జరిపినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో అక్కడున్న ప్రజలు భయాందోళనలకు గురయ్యారు.ప్రత్యక్ష సాక్షి మద్దెల విజయరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కర్నూలు 3 టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 201/2026 కింద భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 125తో పాటు ఆయుధాల చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని అతని లైసెన్స్డ్ రివాల్వర్‌తో పాటు తూటాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతర విచారణ పూర్తి చేసి రిమాండ్‌కు పంపినట్లు కర్నూలు 3 టౌన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెల్లడించారు.

## 9 ఏళ్ల సేవల అనంతరం పోలీసు ట్రాకర్ డాగ్ 'రాఖీ' మృతి

**హత్యలు, దొంగతనాల కేసుల దర్యాప్తులో విశేష సేవలు పోలీసు అధికారుల ఘన నివాళి**



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 27)**
కర్నూలు జిల్లా పోలీసుశాఖలో దాదాపు తొమ్మిది సంవత్సరాల పాటు విశేష సేవలందించిన పోలీసు ట్రాకర్ డాగ్ 'రాఖీ' వృద్ధాప్యం, అనారోగ్య కారణాలతో మృతి చెందింది. 2017 నుంచి 2026 వరకు కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పలు కీలక నేరాల దర్యాప్తులో భాగస్వామ్యమై పోలీసుశాఖకు అమూల్యమైన సేవలు అందించిన రాఖీ మృతి పోలీసు సిబ్బందిని కలచివేసింది.లాబ్రడార్ జాతికి చెందిన మగ ట్రాకర్ డాగ్ రాఖీ, కర్నూలులోని స్పెషల్ బ్రాంచ్ కార్యాలయం సమీపంలోని డాగ్ స్క్వాడ్ కార్యాలయంలో తుదిశ్వాస విడిచింది. దొంగతనాలు, హత్యలు సహా అనేక నేరాల ఛేదనలో కీలక ఆధారాలను గుర్తించి కేసుల పురోగతికి తోడ్పడింది.రాఖీ మృతదేహానికి దిన్నేదేవరపాడు సమీపంలోని జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో పోలీసు అధికారులు, సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించగా, డాగ్ స్క్వాడ్ సిబ్బంది భావోద్వేగంతో రాఖీ సేవలను స్మరించుకున్నారు.రాఖీ కర్నూలు జిల్లాకు వచ్చిన నాటి నుంచి హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ డాగ్ హ్యాండ్లర్‌గా వ్యవహరిస్తూ దాని శిక్షణ, విధుల నిర్వహణలో కీలక పాత్ర పోషించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ (అడ్మిన్) జావేద్, ఆర్ఎస్ఐలు, డాగ్ స్క్వాడ్ పోలీసు సిబ్బంది పాల్గొని రాఖీకి తుది వీడ్కోలు పలికారు. పోలీసుశాఖకు విశేష సేవలందించిన రాఖీ మరణం జిల్లా పోలీసు కుటుంబంలో విషాదాన్ని నింపింది.

# భారత క్షిపణి పితామహుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంకు ఘన నివాళులు

**యువతకు కలాం ఆశయాలే చిరస్థాయి స్ఫూర్తి**

**కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డా. కె. చిట్టి నరసమ్మ**

**ప్రజాబంధు ప్రకట కోటయ్య సేవలను స్మరించిన వైద్య కళాశాల అధికారులు**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 27)**
భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త, భారతరత్న పురస్కార గ్రహీత, 'భారత క్షిపణి పితామహుడు'గా పేరుగాంచిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 11వ వర్ధంతి సందర్భంగా కర్నూలు మెడికల్ కాలేజీలో ఘనంగా నివాళులర్పించారు. కళాశాలలోని నూతన ఉపన్యాసకుల గ్యాలరీలో ఏర్పాటు చేసిన డాక్టర్ కలాం విగ్రహానికి అడిషనల్ డీఎంఈ, కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ, వైస్ ప్రిన్సిపల్స్, విభాగాధిపతులు, ప్రొఫెసర్లు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు.
ఈ సందర్భంగా డాక్టర్ చిట్టి నరసమ్మ మాట్లాడుతూ, డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం ప్రతి భారతీయుడికి, ముఖ్యంగా యువతకు మరియు వైద్య విద్యార్థులకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. అత్యంత సాధారణ కుటుంబంలో జన్మించి దేశ అత్యున్నత పదవైన రాష్ట్రపతి పదవిని అలంకరించిన ఆయన, తన కృషి, క్రమశిక్షణ, వినయం, దేశభక్తి మరియు విజ్ఞానంతో భారతదేశానికి ప్రపంచవ్యాప్తంగా విశిష్ట గుర్తింపు తీసుకువచ్చారని కొనియాడారు.
శాస్త్రవేత్తగా భారతదేశ క్షిపణి, అంతరిక్ష సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన అందించిన సేవలు అపారమని, రాష్ట్రపతిగా కోట్లాది మంది యువతలో ఆత్మవిశ్వాసాన్ని నింపారని తెలిపారు. యువత పెద్ద కలలు కనాలని, ఆ కలలను సాధించేందుకు నిరంతరం శ్రమించాలని తన జీవితమంతా సందేశం ఇచ్చిన మహనీయుడు డాక్టర్ కలాం అని అన్నారు.
వైద్య విద్యార్థులు విజ్ఞానంతో పాటు మానవతా విలువలను అలవర్చుకుని సమాజ సేవకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ కలాం ప్రసిద్ధ సూక్తిని గుర్తు చేస్తూ, "కలలు కనండి... ఆ కలలు ఆలోచనలుగా మారాలి. ఆ ఆలోచనలు కార్యాచరణగా రూపాంతరం చెంది వ్యక్తిగత విజయానికి, దేశ ప్రగతికి దారితీయాలి" అని వివరించారు.
అదేవిధంగా ప్రజాబంధు కీర్తిశేషులు ప్రకట కోటయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. చేనేత రంగ అభివృద్ధికి, సహకార ఉద్యమ బలోపేతానికి, స్వాతంత్ర్య సమరయోధుడిగా ప్రకట కోటయ్య చేసిన విశేష సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. సమాజ అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ సిందియా శుభప్రద, ఫిజియాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎలిజబెత్ రాణి, మైక్రోబయాలజీ విభాగాధిపతి డాక్టర్ నాగజ్యోతి, ప్రొఫెసర్లు డాక్టర్ వాల్మీకి శ్రీనివాస్, డాక్టర్ వెంకటేశ్వర్లు, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అరుణ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ రవినాయక్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ ప్రసన్నరాణి, లెక్చరర్లు సురేష్ కుమార్, సుధాకర్, వినోద్ కుమార్, హరి, సీనియర్ రెసిడెంట్లు, పీజీ మరియు యూజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్టీపీల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**: కమిషనర్ చల్లా ఓబులేసు**

**జమ్మిచెట్టు ప్రాంతంలోని 10 ఎంఎల్‌డీ ఎస్టీపీ పనుల పరిశీలన పారిశుద్ధ్యం, మురుగు కాలువల నిర్వహణపై ప్రత్యేక దృష్టి**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 27)**
నగరంలో నిర్మాణ దశలో ఉన్న సివెజ్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ల (ఎస్టీపీల) పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు.
జమ్మిచెట్టు ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న 10 ఎంఎల్‌డీ సామర్థ్యం గల నూతన ఎస్టీపీ పనులను కమిషనర్ క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.
అనంతరం పాతబస్తీ ప్రాంతంలోని పలు కాలనీల్లో పారిశుద్ధ్య నిర్వహణ, మురుగు కాలువల పూడికతీత పనులు, చెత్త సేకరణ ప్రక్రియలను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. నగర ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదేవిధంగా కొండారెడ్డి బురుజు వద్ద నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేసి అక్కడి సౌకర్యాలు, ఆహార నాణ్యతపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్లు ముర్తుజా వలి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం "కూటమితోనే" సాధ్యం

**రూ.1 కోటి అభివృద్ధి పనులు ప్రారంభం**

**రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ**

**హంద్రీనీవాపై వైసీపీకి హక్కులేదు**



**అనంతపురం/రాప్తాడు, జూలై 27,(రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి, ప్రజా సంక్షేమం దశగా ముందుకు సాగుతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగారెండేళ్ల కూటమి ప్రభుత్వం హయాంలో ఏం చేశామన్నది ప్రజలే వివరిస్తున్నారని.. మరి ఐదేళ్లలో మీరు ఏం చేశారో చెప్పుకునే ధైర్యం ఉందా అని ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ వైసీపీకి సవాల్ విసిరారు.

**రూ.50 లక్షల డీఎంఎఫ్ నిధులతో నిర్మించిన బీ.టీ రోడ్డు**

ఆత్మకూరు మండలం, ముట్టాల పంచాయతీ, పాపంపల్లి గ్రామంలో ఆమె రెండేళ్ల పాలనపై ఇంటింటికీ ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతమ్మకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. పూలవర్షం కురిపిస్తూ గ్రామంలోకి స్వాగతం పలికారు. ముందుగా ఆత్మకూరు – పేరూరు ప్రధాన రహదారి నుంచి పాపంపల్లి వరకు 50లక్షల డీఎంఎఫ్ నిధులతో నిర్మించిన బీ.టీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం పాపంపల్లి గ్రామంలో రూ.50 లక్షల ఎం.జి ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులతో నిర్మించిన అంతర్గత సి.సి రోడ్లను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**గర్భిణీ స్త్రీలకు సీమంతాల కార్యక్రమం**

**రూ.4.50 లక్షల వాటర్ ప్లాంట్ ప్రారంభం**

అనంతపురం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 91అంగన్వాడీ సెంటర్లకు ఇండక్షన్ స్టవ్ లు, వంట పాత్రలు ఎమ్మెల్యే సునీతమ్మ పంపిణీ చేశారు. అలాగే చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణీ స్త్రీలకు సీమంతాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి కార్యక్రమంలో భాగంగా రూ.4.50 లక్షల మండల పరిషత్ నిధులతో ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఆ తర్వాత ఆమె గ్రామంలో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి ఇంటికీ వెళ్తూ రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ రెండేళ్లలో ఎలాంటి పథకాలు వచ్చాయి.. అలాగే గ్రామం, మండలం, నియోజకవర్గం, రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు మీకు తెలుసా అంటూ ఆరా తీశారు. సంక్షేమ పథకాల విషయంలో ప్రజలు పూర్తి స్థాయిలో ఆనందం వ్యక్తం చేశారు. అభివృద్ధి గురించిన కరపత్రాలు అందజేస్తూ ఎమ్మెల్యే సునీతమ్మ ముందుకు సాగారు.

**రూ.275బికోట్లతో వివిధ పథకాల కింద రోడ్ల నిర్మాణాలు**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతమ్మ మాటలాడుతూ ఈ రెండేళ్లలో ఎలాంటి పథకాలు అందించామన్నది ప్రజలే వివరిస్తున్నారన్నారు. పింఛన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం వంటి పథకాల విషయంలో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇవే కాకుండా మెగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టుల భర్తీ చేశామన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా పల్లె పండుగ పేరుతో 8వేల కిలోమీటర్ల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణాలు చేపట్టామన్నారు. ఈ రెండేళ్లలోనే రాప్తాడు



నియోజకవర్గంలో రూ.275బికోట్లతో వివిధ పథకాల కింద రోడ్ల నిర్మాణాలు చేపట్టామన్నారు.
రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని.. రాయలసీమ ప్రాంతానికి లక్ష కోట్ల వరకు పెట్టుబడులు వచ్చాయన్నారు. మరోవైపు హంద్రీనీవా కాలువను 3800క్యూసెక్కుల వెడల్పు చేసి అన్ని ప్రాంతాలకు నీరు ఇస్తున్నట్టు చెప్పారు. హంద్రీనీవా గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదన్నారు. పేరూరు జలాశయానికి నీరు ఇచ్చే పనులు గత టీడీపీ హయాంలో ఇదే పంచాయతీలో చేపడితే.. గత ఐదేళ్లలో ఒక గంపెడు మట్టి కూడా తీయలేదన్నారు. ఇప్పుడు కూటమి వచ్చాకే మళ్లీ పనులు మొదలవుతున్నాయన్నారు. వాస్తవాలు ఇలా ఉంటే హంద్రీనీవా గురించి వైసీపీ నాయకులు అసత్యప్రచారాలు చేస్తున్నారని.. ఇలాంటి వాటిని నమ్మవద్దని ఎమ్మెల్యే సునీతమ్మ సూచించారు.




# గడపగడపకు టిడిపి సంక్షేమం

## రెండేళ్ల అభివృద్ధి నమ్మకం కూటమి లక్ష్యం.-ముక్కా రూపానంద రెడ్డి.

**రైల్వే కోడూరు జూలై 27 రిపబ్లిక్ న్యూస్.**
గడపగడపకు సంక్షేమం రెండేళ్ల అభివృద్ధి నమ్మకం టిడిపి లక్ష్యం, ప్రజల జీవన విధానం తలసరి ఆదాయం అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాష్ట్రంలో ప్రజలు ఆనందంగా జీవించడానికి అన్ని విధాల ఎంత దూరమైనా ముందుకు సాగుతామని కూడా చైర్మన్ రైల్వే కోడూరు టిడిపి అధ్యక్షుడు ముక్కా రూపనంద రెడ్డి అనంతరాజు పేట లో జరిగిన డోర్ టు డోర్ కార్యక్రమంలో స్పష్టం చేశారు
రైల్వే కోడూరు మండలం అనంతరాజుపేట పంచాయతీ తుంగ వాండ్ల పల్లి గ్రామం లో రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం
నిర్వహించారు గడపగడపకు కార్యక్రమంలో ప్రజలు అడుగున రూపానంద రెడ్డికి స్వాగతం పలికారు
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండేళ్ల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా ముక్కా రూపానంద రెడ్డి ఎండను లెక్క చేయక అనంతరాజుపేట పంచాయతీ తుంగవండ్ల పల్లి లో ప్రతి ఇంటిని సందర్శించారు. ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, రెండేళ్ల నమ్మకం



సంక్షేమం, అభివృద్ధి కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజల అభిప్రాయాలు, స్థానిక సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, ప్రజల సూచనలు ప్రభుత్వానికి మార్గదర్శకంగా ఉంటాయని అన్నారు.
ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు,, యువత పాల్గొన్నారు. అనంతరం ప్రజలు తమ సమస్యలను ముక్కా రూపానంద రెడ్డి దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఉదయం చిన్నఓరంపాడు కమ్మ



పల్లెలో గడపగడపకు కార్యక్రమం ఘనంగా జరిగినది ప్రతి గడప అడుగడుగున రూపానంద రెడ్డికి స్వాగతం పలికింది అనంతరం రూపానంద రెడ్డి మండల కేంద్రం పుల్లంపేట జాతీయ రహదారి పక్కన నూతన టిడిపి పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు, తెలుగుదేశం పార్టీ నాయకులు కోడూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రాజు,కావుటూరు గజేంద్రనాయుడు నాగేంద్ర నాయుడు కోటేశ్వరరావు నాగినేని రమేష్ నాయుడు ఓబులవారిపల్లి సీనియర్ నాయకులు ఓబిలి శ్రీధర్ రెడ్డి. ఓబిలి శ్రీనివాసరెడ్డి పున్నాటి వాసుదేవ రెడ్డి, ఓబులవారిపల్లి మైనార్టీ నాయకుడు షేక్ వల్లి,ఓబిలి ప్రసాద్ రెడ్డి,నూక పాప గారి బాబుల్ రెడ్డి , పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అట్టహాసంగా జరిగిన అమరావతి ఛాంపియన్ షిప్ క్రీడల ఎంపిక.

## ముఖ్య అతిథి సాయి వికాస్ రెడ్డి.

**రైల్వే కోడూరు జూలై 27 రిపబ్లిక్ న్యూస్.**
అమరావతి ఛాంపియన్‌షిప్ 2026లో భాగంగా రైల్వే కోడూరు నియోజకవర్గ స్థాయి క్రీడాకారుల ఎంపిక కార్యక్రమం సోమవారం ఓబులువారిపల్లి మండలం చిన్నరాజుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ విభాగాల్లో అండర్-17, అండర్-23 బాలురు, బాలికలు క్రీడాకారులకు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికలు నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగారైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి కుమారుడు, యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డి
పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ
గ్రామీణ ప్రాంత యువతలో ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. విద్యార్థులు క్రీడలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.





ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ కార్యదర్శి జి.వి. భానుమూర్తి రాజు ఎస్ఎంసీ చైర్మన్ ఎస్. రెడ్డయ్య,పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు పాల్గొనగా ఎ. రమణ,అధ్యక్షత వహించారు,ఉపాధ్యాయులు, క్రీడా ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.
అనంతరం అదే గ్రామ పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, మెనూ అమలు, వంటశాల నిర్వహణను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందించడం కూటమి



ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షేమం, ప్రభుత్వ పథకాల అమలుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.

# భూములు లాక్కోవద్దు.. రైతులకు న్యాయం చేయాలి

**: వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి -కర్నూలు జిల్లా కలెక్టర్కు వినతి పత్రం ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే కాటసాని**

**ఓర్వకల్లు ప్రతినిధి, జులై 27(రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లా : ఓర్వకల్లు మండలం మీదివేముల గ్రామంలో ఏపీఐఐసీ భూసేకరణ పేరుతో రైతుల నుంచి 200 ఎకరాల భూములను సేకరించే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి గారు సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి కి వినతిపత్రంఅందజేశారు. ఈ సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఏళ్ల తరబడి సాగు చేసుకుంటూ జీవనాధారంగా ఉన్న భూములను తక్కువ నష్టపరిహారంతో తీసుకుని రైతుల జీవితాలను అంధకారంలోకి నెట్టివేయాలని ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. రైతుల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా భూసేకరణ చేయడం



అన్యాయమని, దీనిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. అంతేకాకుండా, ఈ భూసేకరణ అమలైతే గ్రామంలో పశుగ్రాసం కొరత ఏర్పడటంతో పాటు గ్రామస్తులు తమ ఇళ్లను కూడా ఖాళీ చేయాల్సిన పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలోని రైతులకు ప్రభుత్వం భరోసా కల్పించాలని, రైతుల జీవనోపాధికి భంగం కలిగించే ఈ భూసేకరణను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఈ భూసేకరణను తీవ్రంగావ్యతిరేకిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉచిత ఇసుక పేరుతో టీడీపీ నాయకులు దోపిడీలకు పాల్పడుతున్నారని కాటసాని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మీదివేముల గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బొందిమడుగులరైతుల చుక్కల భూముల పంటలకు క్రాప్ ఇన్సూరెన్స్ కట్టించుకోవాలి.

**అదేవిధంగా ఆగస్టు 15 వరకు ఇన్సూరెన్స్ గడువు పొడిగించాలి..**

**జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చినఏపీ రైతు సంఘం**

**రైతులకు న్యాయం చేయాలనిఏపీ రైతు సంఘండిమాండ్**

**కర్నూలు ప్రతినిధి, జులై 27(రిపబ్లిక్ న్యూస్**
ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కర్నూలు జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం తుగ్గలి మండలం బొందిమడుగుల గ్రామ రైతుల చుక్కల భూములుగా మరియు అస్సన్మ్యాండ్ భూముల పంటలకు క్రాఫ్ట్ ఇన్సూరెన్స్ కట్టించుకోవాలని అలాగే గడువు కూడా పెంచాలని ఆగస్టు 15 వరకు డిమాండ్ తో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి, పాల్గొనారు, ఈ సందర్భంగా జగన్నాధం గారు మాట్లాడుతూ ఎప్పుడో బ్రిటిష్ వారు చుక్కలు పెడితే వాటిని ప్రభుత్వాలు కొనసాగిస్తూ రైతులకు తీరని అన్యాయం చేస్తున్నారు. సర్వే నెంబర్లలో ఆన్లైన్లో చూపిస్తున్న కొంతమంది రైతులకు రైతు భరోసా వస్తుంది ఆధార్ కార్డ్ ఆన్లైన్ లో లింకు చూపిస్తున్నాయి, ఫార్మర్ ఐడి కార్డులు కూడా ఉన్నాయి అయినా అధికారులు పోర్టల్ లో అప్లోడ్ కావడం లేదని చెప్పి క్రాప్ ఇన్సూరెన్స్ కట్టించుకోకపోవడం చాలా అన్యాయము రైతులకు చాలా




నష్టం చేకూర్చే విధంగా సమయం తక్కువ పెట్టి ఇలా కుంటి సాకులతో కాలయాపన చేస్తూ రైతులకు చాలా ఇబ్బందులు గురిచేస్తుంది కూటమిప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి చుక్కల భూములకు అన్ సైడ్ భూములకు ఫార్మర్ ఐడి ఉన్న ప్రతి రైతుకు క్రాప్ ఇన్సూరెన్స్ కట్టించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు గారు చెప్పిన వాగ్దానాలనే నెరవేర్చమని అడుగుతున్నాము తప్ప మేమేమి గొంతెమ్మ కోరకలు కోరడం లేదని దేశానికే వెన్నెముకైనటువంటి రైతాంగానే ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు మాటలు గొప్ప గా చెప్పడం పబ్లిసిటీ వరకే సరిపోయింది గాని 40 సంవత్సరాల నుంచి తగిలి మండలం బొందిమడగల గ్రామం రైతులు సాగు చేసుకుంటూ ప్రకృతి వై ప్రయాణం తట్టుకొని నిలబడి అప్పుల పాలయ్య కూడా భూమిని నమ్ముకొని వ్యవసాయం చేస్తున్నటువంటి రైతులకు రైతు భరోసా వేస్తుంది నామకమాత్రమే కానీ క్రాఫ్ట్ ఇన్సూరెన్స్ మాత్రమే చేయించుకోవడం లేదు రైతాంగానికి పంట నష్టం అందుకు చాలా ఇబ్బందుల పాలై ఆత్మహత్య చేసుకోవాల్సిన స్థితి కల్పిస్తున్న ఈ ప్రభుత్వాన్ని క్రాఫ్ట్ ఇన్సూరెన్స్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని గడువు ఆగస్టు 15 వరకు పెంచాలని విత్తనామేసిన వర్షాలు రాక చాలా ఇబ్బంది పడుతున్నారు రైతన్నకి టైం తక్కువ పెట్టు ఇంకా ఇబ్బంది గురి చేయడము అన్యాయమని రైతులకు న్యాయం చేయాలని కర్నూలు జిల్లా కలెక్టర్కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మేడం గారు స్పందిస్తూ క్రాప్ ఇన్సూరెన్స్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గడువు పెంచే విషయము తన చేతిలో లేదని చెప్పారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని తెలియజేస్తూ లేని పక్షంలో రైతులకు కూడా గట్టి రైతు పోరాటం ఉదృతం చేయాల్సిన వస్తుందని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శిలు సి మహేష్, డి శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కల్లూరు మండల కార్యదర్శి బి బి రాముడు, బొంది మడుగులరైతు నాయకులు, ం మల్లికార్జున, గుడిసె మద్దిలేటి, బి మద్దిలేటి, రాజేష్ రాముడు శివ శంకరు తెలుగు రంగస్వామి హరికృష్ణ సాంబశివుడు ఆదినారాయణ లక్ష్మన్న తెలుగు చక్రవర్తి చాకలి రామాంజనేయులు జల్ల వెంకట రాముడు శ్రీనివాసులు, సుంకన్న తదిత గ్రామ రైతులు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

# గుత్తి కోటలో పార్కు ఏర్పాటు చేయాలి

## మున్సిపల్ కమిషనర్‌కు కోట ప్రజల వినతి

**గుత్తి, జూలై 27:( రిపబ్లిక్ న్యూస్)**
గుత్తి కోటలోని శ్రీ రామస్వామి ఆలయం సమీపంలో ఉన్న సుమారు 6.30 ఎకరాల నిరుపయోగ భూమిలో ప్రజలకు ఉపయోగపడేలా అందమైన పార్కును నిర్మించాలని గుత్తి మున్సిపల్ కమిషనర్‌కు స్థానిక



కోటవాసులు వినతిపత్రం సమర్పించారు. రామాలయం పక్కనే ఉన్న రామస్వామి గుడి అగ్రహారానికి చెందిన ఈ భూమి చాలా కాలంగా నిరుపయోగంగా ఉండటంతో అవాంఛనీయ కార్యకలాపాలకు నిలయంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో కోట పరిసర ప్రాంత ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆ స్థలంలో ఆధునిక సౌకర్యాలతో కూడిన పార్కును ఏర్పాటు చేస్తే స్థానిక ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణంలో విశ్రాంతి, ఆహ్లాదం లభించడంతో పాటు ఉదయం, సాయంత్రం వాకింగ్‌కు వచ్చే వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అలాగే గుత్తి కోటను సందర్శించే పర్యాటకులకు కూడా ఆకర్షణీయమైన ప్రదేశంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రజోపయోగ కార్యక్రమంగా పార్కు నిర్మాణాన్ని చేపట్టాలని, దీనిపై మున్సిపల్ అధికారులు సానుకూలంగా స్పందించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని గుత్తి కోట ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, రామకృష్ణ, రమేష్, నరసింహులు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# డోర్ టు డోర్ కార్యక్రమంలో గుమ్మనూరు ఈశ్వర్

**గుత్తి, జూలై 27: (రిపబ్లిక్ న్యూస్)**
గుత్తి పట్టణంలోని 4వ వార్డు ఎస్ఎస్‌పల్లిలో నిర్వహించిన "రెండు సంవత్సరాల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం" డోర్ టు డోర్ కార్యక్రమంలో గుత్తిపామిడి మండలాల టీడీపీ ఇన్‌చార్జి గుమ్మనూరు ఈశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక టీడీపీ నాయకులు,





కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని గుమ్మనూరు ఈశ్వర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్, జిల్లా ఉపాధ్యక్షుడు బద్రి వలి,పట్టణ అధ్యక్షుడు ఎంకే చౌదరి, బి. లక్ష్మీరంగయ్య యాదవ్, చికెన్ శీనా యాదవ్, ఎర్రగుడి రమేష్, లాయర్ సోము, రసూల్,పోతుల అరవింద్ యాదవ్, సూరి యాదవ్, బండగేరి రవి, చంద్రశేఖర్ యాదవ్, సునిల్ యాదవ్, కాలవ భరత్ కుమార్, కాలవ శ్రీదేవి, సునీత కిరణ్‌తో పాటు టీడీపీ నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులపై నమోదైన కేసులు ఎత్తివేయాలని విజ్ఞప్తి

**గుత్తి, జూలై 27:( రిపబ్లిక్ న్యూస్ )**
నీట్ పరీక్షల నిర్వహణను రాష్ట్రాలకే అప్పగించాలని, ఎన్‌టీఏ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు గుత్తి పట్టణంలోని మండ్రోసత్రం సమీపంలో ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం నిరసన కార్యక్రమం



నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ కారణంగా ఆత్మహత్యలకు పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 కోటి పరిహారం అందించాలని కోరారు. అలాగే ఇటీవల ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆందోళనలో పాల్గొన్న విద్యార్థులు, నిరుద్యోగులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రామదాసు, పట్టణ కార్యదర్శి రాజు యాదవ్, మండల సహాయ కార్యదర్శి వెంకటరాముడు, నియోజకవర్గ నాయకుడు రమేష్‌బాబు, పట్టణ సహాయ కార్యదర్శి నజీర్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నాగార్జున, రజాక్, సీనియర్ నాయకులు డానియల్, టీ. భాషా, రామకృష్ణ, శివకుమార్, పేరం గణేష్, మౌలాలి, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# పాణ్యం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బ్రాహ్మణ పల్లెలో టిడిపి చేసిన అభివృద్ధిపై ఇంటింటికి ప్రచార కార్యక్రమం

## ఓర్వకల్లు మండలం టిడిపి మండల కన్వీనర్ నాగిరెడ్డి ఆధ్వర్యంలో



**ఓర్వకల్లు ప్రతినిధి, జులై 27 (రిపబ్లిక్ న్యూస్)**పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి ఆదేశాల మేరకు ఓర్వకల్లు మండలం బ్రాహ్మణపల్లెలి గ్రామం, బూత్ నెం. 269 పరిధిలో ఇంటింటి ప్రచార కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు మండల అధ్యక్షులు దుగ్గపూటి నాగిరెడ్డి, రాజశేఖర్ చౌదరి, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాసులు, కరుణాకర్, బాషా, పెద్దన్న తదితర నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు పార్టీ బలోపేతానికి ప్రతి ఇంటిని సందర్శించి ప్రచారం నిర్వహించారు. టిడిపి కార్యకర్తలు పార్టీ అభిమానులు పాల్గొన్నారు

# చిప్పగిరి లో ఇంట్లో పేలిన సిలిండర్ తప్పిన ప్రమాదం





**చిప్పగిరి, జూలై, 27, ( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండల కేంద్రంలో నరసింహులు నివాసంలో సోమవారం గ్యాస్ లీకేజీ కారణంగా ఒక్కసారిగా పేలుడు సంభవించింది, ఘటన జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో భారీ ప్రాణాపాయం తప్పింది, పేలుడు ధాటికి వంటగదిలోని గ్యాస్ స్టవ్, పాత్రలు, ఇతర వంట సామగ్రి దెబ్బతిన్నట్లు తెలిసింది. ప్రస్తుతం నరసింహులు తిరుపతిలో ఉండగా, సమాచారం అందుకున్న ఆయన అల్లుడు రాజు వెంటనే ఇంటికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు, ఇంట్లోని వంటగది పూర్తిగా దెబ్బతినడంతో పాటు సామగ్రికి నష్టం జరిగినట్లు గుర్తించారు, అదృష్టవశాత్తూ ఎవరూ ఇంట్లో లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు, ఈ ఘటనతో స్థానికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# విద్యార్థుల పోరాట ఫలితమే కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా :ఎస్ఎఫ్ఐ

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో సంబరాలు.

**ఆళ్లగడ్డ జులై 27 రిపబ్లిక్ న్యూస్.**
ధర్మేంద్ర ప్రధాన్‌ను రాజీనామా చేయించే వరకు నిరంతరంగా పోరాడిన ప్రతి విద్యార్థికి, యువతకు, ప్రజాస్వామ్య శక్తులకు జేజేలు తెలియజేసీ ఆళ్లగడ్డ పట్టణంలో కేక్ కట్ చేసి, చాక్లెట్ పంచి సంబరాలు చేసుకున్న ఎస్ఎఫ్ఐ ఆళ్లగడ్డ మండల్ ఇంచార్జ్ అధ్యక్షుడు మున్నా మరియు ఎస్ఎఫ్ఐ నాయకులు
అనంతరం ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ
ఇది విద్యార్థుల ఐక్యత సాధించిన చారిత్రాత్మక విజయం. సంఘటిత విద్యార్థి శక్తి ముందు ఏ పాలకుడూ గొప్పవాడు కాదని ఈ పోరాటం మరోసారి నిరూపించింది. గత రెండు నెలలుగా కొనసాగిన విద్యార్థుల ఉద్యమం నరేంద్ర మోదీ ప్రభుత్వ అహంకార కోటను కదిలించింది. ఈ పోరాటంలో విద్యార్థులతో కలిసి నిలిచిన అన్ని ప్రజాస్వామ్య, ప్రగతిశీల విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది. ముఖ్యంగా దేశవ్యాప్తంగా విద్యార్థి ఆగ్రహాన్ని శాంతియుతమైన, శక్తివంతమైన ప్రజాస్వామ్య ఉద్యమంగా మలచడంలో కీలక పాత్ర పోషించిన జబీ్తో పాటు అన్ని ప్రగతిశీల విద్యార్థి సంఘాల నాయకత్వాన్ని అభినందిస్తోంది. ఈ విజయం




కేవలం ఒక మంత్రి రాజీనామాతో ముగిసే విజయం కాదు. భారత విద్యా వ్యవస్థలో సమూల సంస్కరణల కోసం కొనసాగుతున్న పోరాటంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయి. భారత విద్యారంగాన్ని పట్టిపీడిస్తున్న వ్యవస్థాగత సంక్షోభం పూర్తిగా తొలగే వరకు మా పోరాటం వివిధ రూపాల్లో కొనసాగుతుంది. 20 మందికి పైగా విద్యార్థుల ప్రాణాలు బలిగొన్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (చీూా)ను వెంటనే రద్దు చేయాలి. విద్యార్థి వ్యతిరేక విధానాలకు చట్టబద్ధత కల్పిస్తున్న జాతీయ విద్యా విధానం (చీజూా)-2020ను ఉపసంహరించుకోవాలి. పరీక్షల అక్రమాలు, వైఫల్యాల వల్ల నష్టపోయిన విద్యార్థులకు, వారి కుటుంబాలకు సంపూర్ణ న్యాయం జరగాలి. దేశంలోని ప్రతి విద్యార్థికి సమానమైన, న్యాయబద్ధమైన, సమగ్ర విద్య అందే వరకు మా ప్రతిఘటన ఆగదు.
చీజుజు పరీక్షల్లో జరిగిన అక్రమాలకు వ్యతిరేకంగా మొదటిసారిగా ఉద్యమాన్ని ప్రారంభించిన సంఘాల్లో ూఖీ× ఒకటి. గత ఐదేళ్లకు పైగా చీజూా-2020కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరంతర పోరాటం చేస్తోంది. గత రెండు నెలలుగా చీజుజు ప్రశ్నాపత్రం లీక్, చీూా వైఫల్యాలు, శాంతియుత నిరసనలపై ప్రభుత్వ నిర్బంధ చర్యలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విద్యార్థులను సమీకరిస్తూ ఉద్యమాన్ని ముందుండి నడిపించింది.
రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా విద్యార్థులను మరింత విస్తృతంగా సమీకరించి, మా డిమాండ్ల సాధన కోసం మరింత ఉధృతమైన ఉద్యమాలను చేపడతాం. ఈ పోరాటంలో తరాల మధ్య ఉన్న అంతరాలను చెరిపేస్తూ విద్యార్థులు, యువత, ప్రజలు చూపిన ఐక్యత, అంకితభావం, ధైర్యసాహసాలకు ూఖీ× హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తోంది. "ఇప్పుడే పోరాటం మొదలైంది...ముందుంది మరింత పెద్ద పోరాటం!"
ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఆళ్లగడ్డ ఇన్చార్జి అధ్యక్షుడు మున్నా, మరియు ఎస్ఎఫ్ఐ నాయకులు సంతోష్, నరసింహ, ప్రేమ్, చరణ్, భార్గవ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏ పీ జే అబ్దుల్ కలాం 11వ వర్ధంతి కార్యక్రమం.

**ఆళ్లగడ్డ జులై 28 రిపబ్లిక్ న్యూస్.**



భారతరత్న మాజీ రాష్ట్రపతి మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 11వ వర్ధంతిని పురస్కరించుకొని ఆళ్లగడ్డ నియోజవర్గం ఆళ్లగడ్డ ప్రైవేట్ స్కూల్స్ యూనిట్ ఆధ్వర్యంలో. అపుస్మా ఆళ్లగడ్డ అధ్యక్షులు టి అమీర్ బాషా, కోశాధికారి వై ఎన్ చంద్రశేఖర్, ముఖ్య అతిథిగా ఆళ్లగడ్డ టౌన్ సిఐ నాగరాజు రావు సార్ విచ్చేసి ఆళ్లగడ్డ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి ఆళ్లగడ్డ టౌన్ లోని ఐ డి ఎస్ హైస్కూల్ ఉపాధ్యాయ బృందం విద్యార్థి బృందం జాతీయ పతాకాలతో పూలమాల అర్పించి భారత్ మాతాకీ జై ఏపీజే అబ్దుల్ కలాం అమర్ రహే, వందేమాతరం,జై భారత్, అంటూ నినాదాలతో ఘనమైన నివాళి అర్పించినారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన టౌన్ సిఐ నాగరాజు రావు సార్ మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ గొప్ప శాస్త్రవేత్త, ప్రజల రాష్ట్రపతిగా, మానవతావాదిగా,యువత భవిత కోసం తపించిన మహాతపస్విగా, భారతీయుల గుండెల్లో చిరస్మనీయుడుగా నిలిచిపోయాడు. పేపర్ బాయ్ నుండి భారత రాష్ట్రపతిగా మిస్సైల్ మెన్ గా ఏపీజే అబ్దుల్ కలాం గారి జీవితం విద్యార్థులకు యువతకు ఆదర్శం అన్నారు. నిజాయితీకి, నిరాడంబరతకు, క్రమశిక్షణకు నిలువెత్తు రూపం మన మాజీ, రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం అని కొనియాడారు. ఈ సందర్భంగా అపుస్మ ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ. ఏపీజే అబ్దుల్ కలాం శాస్త్రవేత్తగా, రచయితగా,బోధకుడిగా, రాష్ట్రపతిగా భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మహనీయుడు కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అనే సందేశంతో విద్యార్థులను యువతకు ప్రేరణ దాతగా నిలిచాడు. కలలు ఆలోచనలుగా మారుతాయి ఆలోచనలు చర్యలుగా మారుతాయి చర్యలు మీ భవిష్యత్తును నిర్ణయిస్తాయని తెలిపి. దేశానికి ఉపయోగపడే జీవనం మన వల్ల సమాజానికి కొంత మేలు జరిగే లక్ష్యం అంకిత భావం ఉండాలని బోధించారు. వారు 2015లో జూలై 27వ తేదీన మేఘాలయలోని షిల్లాంగ్ లో ఐఐఎంలో విద్యార్థులకు ప్రసంగిస్తూ గుండెపోటుతో తుది శ్వా విడిచారు. వారు భారతీయుడిగా జీవించిన విధానం భావితరాలకు ఆదర్శం అని వక్తలు కొనియాడారు.

# అరుదైన వ్యాధితో బాధపడుతున్న బాలుడికి ఆర్థిక సాయం.

## ప్రజ్ఞ విద్యాసంస్థల ద్వారా 62000వేల రూపాయలు సాయం.

**ఆళ్లగడ్డ జులై 27 రిపబ్లిక్ న్యూస్.**
ఆళ్లగడ్డ నియోజవర్గం ఉయ్యాలవాడ మండలం పాంపల్లి గ్రామం వాస్తవ్యులు నవీన్ కుమార్ రెడ్డి కుమారుడు మూడు నెలల శ్యామ్ నందన్ రెడ్డి చావు బతుకుల మధ్య స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ అట్రోఫీ ఎస్ ఎం ఎ టైప్ వన్ అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారి ప్రాణాలను కాపాడాలంటే 17 కోట్ల ఖరీదు చేసే ఒక ఇంజక్షన్ అవసరము కాగా. ఆళ్లగడ్డ లోని ప్రజ్ఞ విద్యాసంస్థల విద్యాసంస్థల డైరెక్టర్ హేమలత రెడ్డి ఆధ్వర్యంలో.ప్రజ్ఞా విద్యా సంస్థల విద్యార్థుల ద్వారా నేడు 62000 డబ్బును సేకరించి చిన్నారి బాబాయ్ ప్రతాపరెడ్డికి. అపుస్మ ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞ హై స్కూల్ హెచ్ఎం భాష పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ. అందరూ







మానవత్వంతో మూడు నెలల బాబు శ్యామ్ నందన్ ఎస్ఎంఎస్ వ్యాధితో బాధపడుతున్న సందర్భంగా విరాళాలు సేకరించి సహాయం చేసి ఒక బాబు ప్రాణం కాపాడవలసిందిగా కోరుకుంటున్నాం. వెంటనే స్పందించిన ప్రజ్ఞా విద్యా సంస్థల డైరెక్టర్ హేమలత రెడ్డి తమ ప్రజ్ఞ విద్యాసంస్థల విద్యార్థుల ద్వారా విరాళాలు సేకరించుటకు పిలుపునిచ్చి 62 వేల వసూలు చేసి తమ సేవాభావాన్ని మనత్వాన్ని చాటుకున్నందుకు అపుస్మ ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ తరఫున ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియసజెస్తున్నామని. అలాగే ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని అన్ని విద్యాసంస్థల్లో యాజమాన్యం సహకారంతో, విద్యార్థుల సహకారంతో విరాళాలు వసూలు చేసి బాబు శ్యాంనంద్ కాపాడుటశీ కోసం తన వంతు సాయం తను చేస్తానని. అదే విదంగా ఈ కార్యక్రమానికి ప్రజలందరూ తమ వంతు సాయం చేయాలని కోరుతున్నానని అమీర్ బాషా కోరారు. ఈ కార్యక్రమం లో ప్రజ్ఞ విద్యాసంస్థల కరస్పాండెంట్ నరసింహరెడ్డి, డైరెక్టర్ హేమలత రెడ్డి, లెక్చరర్స్ పాల్గొన్నారు.

# విద్యార్థులపై నమోదైన కేసులు ఎత్తివేయాలని విజ్ఞప్తి

**గుత్తి, జూలై 27:( రిపబ్లిక్ న్యూస్ )**
నీట్ పరీక్షల నిర్వహణను రాష్ట్రాలకే అప్పగించాలని, ఎన్టీఏ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు గుత్తి పట్టణంలోని మండ్రోసత్రం సమీపంలో ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ కారణంగా ఆత్మహత్యలకు పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 1 కోటి పరిహారం అందించాలని కోరారు. అలాగే ఇటీవల ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆందోళనలో పాల్గొన్న విద్యార్థులు, నిరుద్యోగులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రామదాసు, పట్టణ కార్యదర్శి రాజు యాదవ్, మండల సహాయ కార్యదర్శి వెంకటరాముడు, నియోజకవర్గ నాయకుడు రమేష్‌బాబు, పట్టణ సహాయ కార్యదర్శి నజీర్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నాగార్జున, రజాక్, సీనియర్ నాయకులు డానియల్, టీ. భాషా, రామకృష్ణ, శివకుమార్, పేరం గణేష్, మౌలాలి, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.



# వివి కండ్రిక దళితులకు వ్యవసాయ భూములు పంపిణీ, స్మశాన వాటిక ఏర్పాటు చేయండి.

## సి ఐ టి యు డిమాండ్.

**రైల్వే కోడూరు జూలై 27 రిపబ్లిక్ న్యూస్.**
రైల్వే కోడూరు మండలం వివి కండ్రిక గ్రామంలోని షెడ్యూల్డ్ కులాలు దళితులకు ప్రభుత్వ భూములను అగ్రవర్ణాల అక్రమ కబ్జాల నుంచి రక్షించి, ప్రతి దళిత కుటుంబానికి రెండు ఎకరాల భూమి పంపిణీ చేయాలని సీఐటీయూ డిమాండ్ చేస్తోందన్నారు, ఈ మేరకు సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో దళితులు ముందుగా గ్రామ సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ మినహా అధికారులు ఎవరూ లేకపోవడాన్ని నిరసిస్తూప్రజల వద్దకు పాలన అనే ప్రభుత్వ నినాదం ఆచరణలో కనిపించడం లేదని విమర్శించారు. ప్రజలు అర్జీలు సమర్పించినప్పటికీ వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి, ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని, దీనివల్ల ప్రజలకు అనవసర ఇబ్బందులు కలుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, వివి కండ్రికలో సుమారు 100 దళిత కుటుంబాలకు సాగు భూమి లేకపోవడంతో వారు కూలీ పనులు, ఉపాధి హామీ పనులపైనే ఆధారపడుతున్నారని తెలిపారు. గ్రామంలో ఇప్పటికీ అంటరానితనం, కుల వివక్ష కొనసాగుతోందని, దళితులకు దోసిట్లో నీళ్లు పోయడం వంటి అమానుష ఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను అగ్రవర్ణాల వారు






ఆక్రమించి మామిడి తోటలు సాగు చేస్తున్నప్పటికీ రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. గతంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టిన తరువాత హెచ్చరిక బోర్డులు మాత్రమే ఏర్పాటు చేసి, ఆక్రమణలను తొలగించలేదన్నారు. గ్రామంలోని స్మశానం ఆక్రమణకు గురైందని, ప్రస్తుతం ఉన్న 40 సెంట్ల స్థలం సరిపోకపోవడంతో కనీసం రెండు ఎకరాల భూమిని స్మశానానికి కేటాయించి, బోరు, భవనం, ఇతర మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే దళితులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని, ఆక్రమణకు గురైన దారులను సర్వే చేసి తిరిగి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.
గ్రీవెన్స్ అర్జీలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి రసీదులు ఇవ్వాలని సీఐటీయూ నాయకులు కోరగా, సంబంధిత అధికారులు అంగీకరించినట్లు తెలిపారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం వద్ద కూడా నిరసన చేపట్టారు.
ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ నాయకుడు ఆర్. వెంకటేష్ మాట్లాడుతూ, వివి కండ్రిక దళితవాడ అభివృద్ధికి చుకోలేదని,పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆవేదన చెందారు . గ్రామంలో వీధి దీపాలు లేకపోవడం, బోరు మరమ్మతులు చేయకపోవడం, తాగునీటి సౌకర్యాలు కల్పించకపోవడం, పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకోవడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దళిత గ్రామాల అభివృద్ధికి కేటాయించే ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు ఎక్కడ ఖర్చు చేశారో ప్రభుత్వం వెల్లడించాలని ప్రశ్నించారు. ఈ సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని ఎంపీడీవో హరిత రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పి. జాన్ ప్రసాద్, కో-కన్వీనర్ నగిరిపాటి ఆనంద్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మోడీ అనిల్, సుబ్రహ్మణ్యం, చంటి రాధిక, సునీత, ఈశ్వరమ్మ, పరమేష్, ప్రసాదుతో పాటు అధిక సంఖ్యలో దళిత మహిళలు పాల్గొన్నారు.

# జల్సాల కోసం బైక్ చోరీలు

## అంతర్ జిల్లా ముఠా అరెస్ట్ -రూ.17.50 లక్షల విలువైన బైక్‌లు స్వాధీనం

### ముగ్గురు యువకులు, ఇద్దరు మైనర్ల నిర్బంధం





**అనంతపురం( ప్రతినిధి), జూలై 27,(రిపబ్లిక్ న్యూస్):** పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నలుగురు స్నేహితులు జల్సాలకు అలవాటుపడి ద్విచక్ర వాహనాల చోరీలను వృత్తిగా మార్చుకున్నారు. అనంతపురం జిల్లాతో పాటు శ్రీ సత్యసాయి, వైఎస్సార్ కడప జిల్లాల్లో వరుసగా బైక్‌లను ఎత్తుకెళ్లి విక్రయిస్తూ సులభంగా డబ్బు సంపాదించేందుకు ప్రయత్నించారు. అయితే మూడో పట్టణ పోలీసులకు చిక్కి చివరకు కటకటాల పాలయ్యారు. వారి వద్ద నుంచి రూ. 17.50 లక్షల విలువైన 24 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు అదనపు ఎస్పీ మహబూబ్ బాషా వెల్లడించారు. మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ లో మధ్యాహ్నం పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ అనంతపురం నగరంలోని రాజీవ్ కాలనీ, ప్రియాంకనగర్‌కు చెందిన సుభాష్ ఆచారి, గోవింద, యోగేశ్వర్‌తో పాటు మరో ఇద్దరు మైనర్లు కలిసి ఈ చోరీలకు పాల్పడుతున్నారు. చిన్నచిన్న పనులు చేస్తూ వచ్చిన ఆదాయం సరిపోకపోవడంతో చెడు వ్యసనాలకు బానిసలైన వీరు సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ద్విచక్ర వాహనాలపై కన్నేశారు. జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాలు, ఆసుపత్రులు, బస్టాండ్లు, మార్కెట్ ప్రాంతాల వద్ద నిర్లక్ష్యంగా పార్క్ చేసిన వాహనాలను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది. చోరీ చేసిన వాహనాల నంబర్ ప్లేట్లను తొలగించి, గుర్తుపట్టకుండా మార్పులు చేసి తక్కువ ధరలకు విక్రయిస్తున్నట్లు గుర్తించారన్నారు. ఈ ముఠా అనంతపురం జిల్లాతో పాటు శ్రీ సత్యసాయి, వైఎస్సార్ కడప జిల్లాల్లోనూ అనేక బైక్ చోరీలకు పాల్పడినట్లు తెలిపారు. నిందితులపై గతంలోనూ రెండు చోరీ కేసులు నమోదై ఉన్నప్పటికీ మళ్లీ అదే నేరాలకు పాల్పడినట్లు వారు తెలిపారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు ఇటీవల జిల్లాలో పెరిగిన ద్విచక్ర వాహనాల చోరీలపై ప్రత్యేక దృష్టి సారించిన మూడో పట్టణ పోలీసులు సాంకేతిక, నిఘా బృందాల సమాచారంతో నిందితుల కదలికలను గమనించారు. విశ్వసనీయ సమాచారం మేరకు అనంతపురం శివారులోని మార్కెట్ యార్డు సమీపంలో మాటువేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు పలు చోరీలకు పాల్పడినట్లు అంగీకరించడంతో వారి వద్ద నుంచి రూ. 17.50 లక్షల విలువైన 24 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు అదనపు ఎస్పీ తెలిపారు. కేసును త్వరితగతిన ఛేదించి భారీ మొత్తంలో చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్న మూడో పట్టణ పోలీసు బృందాన్ని ఆయన అభినందించారు. ప్రజలు తమ వాహనాలను భద్రత ఉన్న ప్రదేశాల్లోనే పార్క్ చేయాలని, స్టీరింగ్ లాక్, అదనపు సెక్యూరిటీ లాక్‌లను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. అలాగే అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, వాహన చోరీలకు సంబంధించిన సమాచారం తెలిసినా వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

# ప్రజా సమస్యలుపరిష్కరించడంలో నిర్లక్ష్యం తగదు.

## తహసీల్దార్ సిద్దేశ్వరరావు.

**రైల్వే కోడూరు జూలై 27 రిపబ్లిక్ న్యూస్.**
మండల కేంద్రం ఓబులవారిపల్లి తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తహసీల్దార్ ఆకుల సిద్దేశ్వరరావు ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించిన అనంతరం అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం తగదని చిత్తశుద్ధితో ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వ యంత్రాంగం ఉందని దృష్టిలో పెట్టుకొని నిర్లక్ష్యం వీడి ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా మందడుగు వేయాలని లేనిపక్షంలో చర్యలు తప్పవని ఆయన వ్యాఖ్యానించారు, ఈ సందర్భంగా మండల రెవెన్యూ




అధికారి మల్లికార్జునరెడ్డి, వీఆర్వోలతో సమావేశమై ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ప్రతి వినతిని పరిశీలించి సంబంధిత అధికారులకు పంపించి, త్వరితగతిన పరిష్కార మార్గాలు చూపాలన్నారు, భూ సర్వేలు, గృహ నివేశ స్థలాలు, భూముల ఆన్‌లైన్ మ్యూటేషన్, ఆధార్ కార్డు సమస్యలు తదితర అంశాలకు సంబంధించిన వినతులు అందాయని తాసిల్దార్ చెప్పారు.
ఈ కార్యక్రమంలో ఆర్ఐ మల్లికార్జునరెడ్డి, చిన్నఓరంపాడు వీఆర్వో రాంబాబు ఓబులవారిపల్లి విఆర్ఓ షేక్ భాను జీవి పురం విఆర్ఓ శంకరయ్య మనోహర్ అంబారపు శ్రీనివాసులు తదితర వీఆర్వోలు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# చౌడేపల్లిలో ఘనంగా ఇంటింటికి తెలుగుదేశం పార్టీ

**చౌడేపల్లి ప్రతినిధి జూలై 27 రిపబ్లిక్ న్యూస్**
మండల కేంద్రమైన చౌడేపల్లిలో గల నేతాజీ నగర్ నందు సోమవారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి పిలుపుమేరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పట్టణ క్లస్టర్ ఇంచార్జి పవన్ కుమార్ తెలిపారు .ఈ కార్యక్రమంలో భాగంగా నేతాజీ నగర్ లోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల యోగక్షేమాలను వారు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. పార్టీ ఆశయాలు ప్రజా సంక్షేమం కోసం తెలుగుదేశం రూపొందించిన ప్రణాళికలను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇన్‌చార్జ్ పవన్ కుమార్, సింగిల్ విండో చైర్మన్ పగడాల హరి రాయల్ మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో నేరుగా పాలుపంచుకోవడమే తెలుగుదేశం పార్టీ నైజమన్నారు ప్రతి కుటుంబానికి కొండంత అండగా నిలిచేందుకు క్షేత్రస్థాయి సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి దిశగా చర్యలు తీసుకొనిదుకు 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు వెళ్లిన ప్రతి ఇంటా ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందన్నారు .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శివప్ప నాయుడు, కార్తీక్ ,మురళి ఆదినారాయణ, గణేష్, మల్లికార్జున టిడిపి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# భరతమాత సిగలో ఎర్రని గులాబీలై వికసించిన అమరలు

**రాయికల్ మండలం జులై 27( రిపబ్లిక్ న్యూస్)**



భరతమాత తలపై మెరిసే మంచు కిరీటం కాశ్మీర్, కాశ్మీర్ కోసం కయ్యానికి కాలు దువ్విన పాకిస్తాన్ ను ఓడించి భరతమాత సిగలో ఎర్రని గులాబీలై వికసించిన అమర జవానులకు నివాళులు అని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ అన్నారు. ఆదివారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా వీర సైనికులకు పట్టణంలోని భరతమాత చౌక్ వద్ద కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు.అమరవీరులను స్మరించుకుంటూ వారి త్యాగాలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో చాటర్డ్ ప్రెసిడెంట్ మోర హన్మాండ్లు ,లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్,కోశాధికారి సుధవేణి మురళి,క్లబ్ సభ్యులు బత్తిని భూమయ్య,మ్యాకల రమేష్,మచ్చ శేఖర్,దాసరి గంగాధర్, కొత్తపెల్లి రంజిత్, వాసం స్వామి,ఆడెపు రాం ప్రసాద్,బొడగం అంజిరెడ్డి,అశోక్, తదితరులు పాల్గొన్నారు

# రాయికల్ లో నకిలీ జర్నలిస్టుల పై చర్యలు తీసుకోవాలి

## జేపీసీ మండల శాఖ అధ్యక్షులు చింతకుంట సాయికుమార్ పోలీసులకు ఫిర్యాదు

**రాయికల్ మండలం జూలై,27 ( రిపబ్లిక్ న్యూస్)**




జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో నకిలీలుగా చెలామణి అవుతున్న నకిలీ విలేకరులపై చర్య తీసుకోవాలని రాయికల్ మండల ప్రెస్ క్లబ్ జేపీసీ సభ్యులు సోమవారం రాయికల్ పోలీస్ ఏఎస్ఐ సైఫద్దీన్ కి వినతి పత్రం ఇచ్చారు ఏలాంటి సభ్యత్వం లేకుండా "వాహనాలపై ప్రెస్ స్టిక్కర్లతో అక్రమ వసూళ్లు" బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు నిజమైన విలేకరులకు చెడ్డ పేరు తెస్తున్న నకిలీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధ్యక్షులు చింతకుంట సాయికుమార్ ప్రెస్ క్లబ్ సభ్యులు కోరారు ఇది ఇలా ఉండగా రాయికల్ మండలంలో మోటర్ సైకిల్ పై కార్లపై ప్రెస్ స్టిక్కర్స్ పెట్టుకొని అక్రమ దందలు చేస్తున్నారని జర్నలిజం అంటే ప్రజలకు,ప్రభుత్వానికి ప్రజాప్రతినిదులకు, ఒక వారతిగా ఉండాలి కానీ అక్రమ దందాలకు పాల్పడడం ఎంతవరకు సమంజసం అని పలువురు విద్యావేత్తలు అంటున్నారు ప్రతివారు నేను జర్నలిస్టునని సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలి కానీ ఇలా అక్రమ దందలకు పాల్పడవద్దని పలువురు విద్యావేత్తలు అంటున్నారు ఈ కార్యక్రమంలో చింతకుంట సాయికుమార్, వాసం లింబాద్రి, కడకుంట్ల జగదీశ్వర్, సయ్యద్ రసూల్, వాసరి రవి, విజయ్, శంకర్ లు పాల్గొన్నారు

# విద్యార్థుల పొట్ట కొడుతున్న టి ఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్ రంజోల్ ప్రిన్సిపాల్ ని సస్పెండ్ చేయాలి

## -పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ డిమాండ్

**సంగారెడ్డి నియోజకవర్గ ప్రతినిధి జూలై 27 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**



టి ఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్ రంజోల్ జహీరాబాద్ నియోజకవర్గం లో ఉన్న గురుకుల పాఠశాలలో కనీసం మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా విద్యార్థుల పొట్టను కొడుతున్నారని స్థానిక జిల్లా అదన కలెక్టర్ గారికి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (గ్రాణూఖ) జిల్లా కమిటీ పక్షాన జిల్లా అదనపు కలెక్టర్ సంగీత గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడుతూ జహీరాబాద్ మండలం టి ఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్ (బాబౌ=జుXూ) రంజోల్ గ్రామంలో గురుకులో ఉన్న విద్యార్థులకు ప్రభుత్వం నియమించిన మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా నాణ్యమైన భోజనం పెట్టకుండా కనీసం ఆయిల్ వాడకుండా ఉల్లిగడ్డ పచ్చిమిర్చి ఇవేం లేకుండా , మెనూ ప్రకారం గుడ్డు అరటిపండు కూడా పెట్టాలి . కానీ ఇవేం పెట్టకుండా అంతేకాకుండా జూన్ నెల మొత్తం శ్రావణమాసం పేరుతో విద్యార్థులకు గుడ్డు చికెన్ మటన్ ఏమి పెట్టలేదు, ఇవి అడిగిన విద్యార్థులను సపరేట్ చేసి మీరు టిసి తీసుకొని పోండి అని విద్యార్థులను భయాందోళనకు గురి చేయడం, విద్యార్థుల తల్లిదండ్రులు ఎవరు క్వశ్చన్ చేసిన మీ అమ్మాయి ఇక్కడ చక్కగా చదవడం లేదు టిసి తీసుకొని వెళ్ళిపొండి అని బెదిరియ్యడము విద్యార్థులను ఇష్టానుసారంగా తిట్టడం ఇలాంటివి కొనసాగిస్తున్నది బెదిరింపులకు పాల్పడడం సరైన తీరు కాదు అంతే కాకుండా ఈ పాఠశాలలో దాదాపుగా 600 మంది విద్యార్థులు హాస్టల్లో ఉంటున్నారు కనక నాణ్యమైన భోజనం పెట్టని ప్రిన్సిపాల్ నీ తక్షణమే సస్పెండ్ చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టే విధంగా చర్యలు చేపట్టే విధంగా చూడాలని అన్నారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సంసిద్ధమవుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఇస్మాయిల్ డివిజన్ నాయకులు అనిరుద్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# చిన్న పిల్లలకు బేబీ కిట్ల పంపిణీ

## ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ ఎస్ నిర్మలమురళి




**అనంతపురం ప్రతినిధి, జూలై 27,(రిపబ్లిక్ న్యూస్):**




నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ ఎస్ నిర్మలమురళి, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ మల్లీశ్వరి చేతుల మీదగా చిన్నారులకు బేబీకిట్ల పంపిణీ చేశారు. సోమవారం ట్రస్టు సభ్యులు మా అన్నయ్య కల్లుమడి రవీంద్రనాథ్ వారి సతీమణి రమాదేవి గారి పుట్టినరోజు అలాగే మా తమ్ముడు శివరాజ ప్రసాద్ వారి సతీమణి శశికళ వారి కుమార్తె నిర్విఘ్న సాయి పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమానికి సహాయం అందించారని తెలిపారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో అప్పుడే పుట్టిన చిన్న పిల్లలకు బేబీ దుస్తులతో పాటు 5 రకాల వస్తువులను అందించామన్నారు. దాదాపు 40 మంది చిన్నారులకు ఈ బేబీ కిట్లు అందించామని తెలిపారు.. అవసరంలోనూ ఆపదలోనూ ఉన్నవారికి వీలున్న ప్రతి ఒక్కరూ ఏదో ఒక రూపంలో సహాయం చేయాలని కోరారు. ట్రస్టు ఆధ్వర్యంలో పేదలకు, చిన్న పిల్లలకు, విద్యార్థుల చదువుకు ఇలా అనేక విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. ట్రస్ట్ నిర్వహణకు కృషి చేస్తున్న దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, అనంతపురం, కళ్యాణదుర్గం రోడ్డు శ్రీ శారద బుక్ స్టాల్ యజమాని శివ రాజ ప్రసాద్ గారు, డాక్టర్ శ్రీహరిని, ఆసుపత్రి సిబ్బంది.... తదితరులు పాల్గొన్నారు.

# అయిత లక్ష్మీనారాయణ ఇంటి నుండి కనికరపు దినేష్ ఇంటి వరకు అండర్ గ్రౌండ్ మురికి కాలువ నిర్మించాలని కోరుతున్నా 8వ వార్డు ప్రజలు

**రాయికల్ మండలం జూలై,27( రిపబ్లిక్ న్యూస్)**





మురికి కాలువల నిర్మాణంలో అయిత లక్ష్మినారాయణ ఇంటి నుండి కనికరపు దినేష్ ఇంటి వరకు అండర్ గ్రౌండ్ పైపుల ద్వారా నిర్మించాలని కనికరపు దినేష్ మున్సిపల్, పాలకవర్గాన్ని,అధికారులను కోరారు శాశ్వతంగా ఉండేవిధంగా ఈ మురికి కాలు నిర్మించాలని దినేష్ కోరారు జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో వర్షాకాలం వచ్చిందంటే ఎనిమిదో వార్డులో ఇండ్లలోకి మురికి నీరు వస్తుందని మునిసిపల్ కమిషనర్ కు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోకపోవడం ఎ శీతవరకు సమంజసమని వార్డ్ ప్రజలు ప్రశ్నిస్తున్నారు ముఖ్యంగా మహేశ్వరి థియేటర్ నుండి వెంకటేశ్వర ఫోటో స్టూడియో ద్వారా గూడ గంగారెడ్డి రైస్ మిల్ నుండి అంగడి బజారు నుండి మేకల జనార్ధన్ బట్టల షాపు నుండి అయితే లక్ష్మీనారాయణ ఇంటి ద్వారా హోంగార్డ్ నరసింహస్వామి ఇంటి ద్వారా దువ్వ నవీన్ ఇంటిదగ్గర నుండి పశీట కాలువకు అనుసంధానం చేసిన మురికి కాలువ వర్షాకాలం వచ్చింది అంటే మురికి కాలువ నుండి వచ్చే నిరు ఇండ్లలోకి ప్రవేశిస్తున్నాయి వర్షం కురిసినప్పుడల్లా మురికి నీరు భారీగా చేరి లోతట్టు ప్రాంతాల్లోని ఇల్లాలోకి ప్రవహిస్తూ స్థానిక ప్రజలను తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు దీంతో వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు చిన్నారులు వృద్ధులకు ప్రమాదకర పరిస్థితిలో పడుతున్నరని ఈ విషయంలో ఎన్నోసార్లు మునిసిపల్ అధికారులు శాశ్వత పరిష్కార చేపట్టడం లేదని ప్రజల ఆరోపిస్తున్నారు ఈ మురికి కాలువను లోతుగా చేసి శాశ్వత పరిష్కారం చూడాలని కాలనీవాసులు కోరుతున్నారు

# ఢిల్లీ ఆంధ్ర అసోసియేషన్ బవనములో జాతీయ తెలుగు విశేష ప్రతిభా పురస్కారం అందుకోనున్న చెరుకు మహేశ్వర శర్మ

**రాయికల్ మండలం జూలై,27 ( రిపబ్లిక్ న్యూస్ )**






తెలుగుభాషా సాహిత్యంలో కృషి చేస్తున్నందుకు,తెలుగు వెలుగు ఆణిముత్యాలు, వ్యాసాలు, వివిధ రచనా వ్యాసంగం చేస్తునందుకు గానూజగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ"జాతీయ తెలుగు విశేష ప్రతిభా పురస్కారం"కు ఎంపికైనట్లు జాతీయ తెలుగు సారస్వత పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేశిరాజు రాంప్రసాద్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహేశ్వర శర్మ రచనలు పలు పత్రికల్లో ప్రచురితమయ్యాయని, 2015 ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్నారని,గతం లో జాతీయ వాగ్దేవి ప్రతిభా పురస్కారం అందుకున్నారని అన్నారు. పాఠశాల సముదాయం ప్రధానో పాధ్యాయులు కాపు శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలుగుభాషను బోధిస్తూ , విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలు పెంపోదిస్తున్నారని, సాహితీ రంగంలో చేస్తున్న కృషికి గాను విశేష ప్రతిభ పురస్కారాన్ని జాతీయ తెలుగు సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో డాక్టర్ సి నారాయణ రెడ్డి జయంతి వేడుకల సందర్భంగా జూలై 28 మంగళవారం సాయంత్రం న్యూఢిల్లీలోని ఆంధ్ర అసోసియేషన్ భవనం లో పలువురు కేంద్ర మంత్రులు పార్లమెంట్ సభ్యుల సమక్షంలో అందజేస్తున్నట్లు, వివరించారు . చెరుకు మహేశ్వర శర్మ పురస్కారం కు ఎంపిక కావడం పై ఉపాధ్యాయసంఘ నాయకులు పుర్రె రమేష్,కె.రజనీకాంత్, వేల్పుల స్వామి, యాదవ్,కుంబాల శ్రీనివాస్ రెడ్డి,గట్టు రమేష్ నర్సయ్య, మండల విద్యాధికారి యస్.రాఘవులు, పాత్రికేయులు తదితరులు అభినందించారు

## మధ్యాహ్న భోజనం పరీక్షిస్తున్న కాంగ్రెస్ పార్టీ

# యూత్ అధ్యక్షుడు కర్రోల్ విష్ణు



**వట్టిపల్లి ప్రజా ప్రతినిధి జులై 27( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

వట్పల్లి మండల్ సాయిపేట్ గ్రామంలో మధ్యాహ్న భోజనం పరిశీలించారు నాణ్యతమైన పుడ్డు అందించాలని కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కోర్పోల్ విష్ణు కోరారు .. పిల్లలతో పాటు భోజనం చేస్తూ రోజు పుడ్డు ఎలా ఉంటుంది అని పిల్లలని అడిగి తెలుసుకున్నారు ... స్కూల్ వార్డెన్ కు మెనూ ప్రకారం నాణ్యతమైన పుడ్డు అందించాలని పిల్లలకి ఎలాంటి ఇబ్బంది జరుగుద్దని కొర్పల్ విష్ణు కోరారు ఆయనతోపాటు 5 వార్డ్ నెంబర్ జొన్నాడ నాగరాజు నల్లవల్లి అడివప్ప కలపల్లి భాస్కర్ పాల్గొన్నారు...

# డా: కత్తి పద్మారావు 73 వ జన్మదిన శుభాకాంక్షలు ఎస్సీ హాస్టల్ లో ఘనంగా నిర్వహించారు

**చౌడేపల్లి ప్రతినిధి జూలై 27 రిపబ్లిక్ న్యూస్**



ఆధునిక సామాజిక పరివర్తన ఉద్యమం మహానేత హేతువాద నాస్తిక భౌతిక ఉద్యమ నాయకుడు దశ సహస్ర బహిరంగ చైతన్య ప్రసన్న ప్రవక్త కుల నిర్మూలన సిద్ధాంతకర్త నడయాడి గతి తర్కిక భౌతిక వాద తప్ప శాస్త్ర కర్త శ్రీ విముక్తి ఉద్యమ బోధికుడు తెలుగుజాతి గర్వించదగ్గ మహా తత్వ వేత బహుజనుల లు బి ని గురుకు ల ఆచార్యుడు ఎస్సీ బాలుర వసతి గృహమునందు కత్తి పద్మారావు గురించి బ్యాంకు రెడ్డప్ప కొనియాడారు. ఈ కార్యక్రమం నందు దళిత నాయకులు బ్యాంకు రెడ్డప్ప, కూరపర్తి శ్రీనివాసులు, చంగల్ రాయుడు, శేఖర, బస్టాండ్ సేకర, ఉత్తరాది హరిప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కడివెల్ల దళితవాడలో స్మశాన స్థలం కల్పించాలి

**ఎమ్మిగనూరు, జూలై 27,( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**



ఎమ్మిగనూరు మండలం కడివెల్ల గ్రామ దళితవాడలో స్మశాన స్థలం లేకపోవడంతో అంత్యక్రియలు నిర్వహించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని కెవిపిఎస్, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ఎం. ప్రసాద్, బి. రాముడు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యతో పాటు గ్రామంలోని పలు మౌలిక సదుపాయాల అంశాలపై సచివాలయ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం అమలులో ఉన్నప్పటికీ దళితులకు స్మశాన స్థలం లేకపోవడం బాధాకరమని అన్నారు. ఎన్నికల సమయంలో దళితులు, బడుగు బలహీన వర్గాలకు అనేక హామీలు ఇస్తున్న ప్రభుత్వాలు, అధికారంలోకి వచ్చిన తరువాత వారి అభివృద్ధిని విస్మరిస్తున్నాయని విమర్శించారు. కడివెల్ల గ్రామంలో దళితులకు తక్షణమే స్మశానవాటిక కోసం ప్రభుత్వ భూమిని సర్వే చేసి, సంబంధిత జీవో నిబంధనల ప్రకారం రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని అధికారులను కోరారు. అలాగే గ్రామంలో తాగునీటి ట్యాంకులు, రోడ్లు, డ్రైనేజీలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రం వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, కోనేరు రంగారావు కమిషన్ సిఫార్సుల మేరకు దళిత పేద కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి ఒక ఎకరం భూమి కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కడివెల్ల గ్రామ సచివాలయ అధికారులకు సమర్పించారు.

# జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విశ్వాసం లోపించిందా!! వంతెన అమలు విషయంలో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పైన ఏమైనా అనుమానం ఉన్నదా!!

## --రాష్ట్ర బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మాజీమంత్రి జీవన్ రెడ్డి ఆరోపణ

**రాయికల్ మండలం జూలై,27( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ ముఖ్య నేతలతో సమావేశంలో పాల్గొన్నా మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ...

జగన్నాథ్ పూర్ గ్రామస్తులు రాయికల్ కి రావాలి అంటే 15 కిలోమీటర్లు కాలి నడుకనా నడువాలి ఈ విషయమై 21 జూన్ 2025 రోజున మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మొదటి సంతకం జగన్నాథ్ పూర్ మరియు బోర్ణపల్లి గ్రామాల మధ్యలో బ్రిడ్జి ఏర్పాటు కొరకు 17.50 కోట్లు మంజూరు చేశారు జీవో పేపర్ మంత్రి లక్ష్మణ్ కుమార్ కి ఎమ్మెల్యే కి వాట్సాప్ చేస్తున్నాను

దీనికి రెండు సార్లు టెండర్ కూడా తీసుకున్నారు

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి జగన్నాథ్ పూర్ బోర్నపల్లి గ్రామాల హై లెవెల్ బ్రిడ్జి కొరకు 16.20 కోట్లతో కేంద్ర గిరిజన శాఖ ప్రతిపాదనలో ఉన్నది మంజూరు కొరకు చర్యలు చేపట్టాలని అన్నారు

అంటే ఎమ్మెల్యే కి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద విశ్వాసం లోపించినదా!!వంతెన అమలు విషయంలో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పైన ఏమైనా అనుమానం ఉన్నదా!!కేవలం 10 కోట్లతో రాష్ట్రంలో ఉత్పన్నమయ్యే కరువును అధిగమించే అవకాశం ఉన్నది విద్యుత్ ఉత్పాదన కావాలన్నా నీరు కావాలి నేను సోషల్ ఫారెస్ట్ సర్వీ చెట్ల పెంపకం చేస్తున్నాను రెండు సంవత్సరాలకు రెండు లక్షలు ఆదాయం వచ్చే అవకాశం ఉన్నది

తుమ్మల నాగేశ్వరరావు మీరు కూడా ఇండిపెండెంట్గా వ్యవహరించండి రేవంత్ రెడ్డి ఇచ్చిన పేపర్ చదవడం కాదు మీ శాఖల నిర్వహణ విషయంలో సొంతంగా వ్యవహరించండి పేపర్ మిల్లులకు ఆంధ్ర ప్రాంతం నుండి కలప దిగుమతి చేసుకుంటున్నారు పోలవరం డ్యామ్ కు చంద్రబాబు నాయుడు కాపర్ డ్యాం కట్టలేదా ఉత్తంకుమార్ రెడ్డి ఒక్కసారి పోలవరం డ్యామ్ ను పరిశీలించండి మీకు ఆ మాత్రం పరిజ్ఞానం లేకపోతే ఎలా మంత్రులు స్వతంత్రంగా లేకపోతే ధర్మేంద్ర ప్రధాన్ లాగా అవుతారు

గతంలో రైతులు పంజాబ్ హర్యానా రైతులు ఢిల్లీని ముట్టడించినట్టు తెలంగాణ రైతులు కూడా ఉద్యమాలు చేసే అవకాశం ఉన్నది ఆయన అన్నారు

ఈ కార్యక్రమంలో రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కాశీరవీందర్ రాయికల్ పట్టణ బి.ఆర్, ఎస్ అధ్యక్షులు ఎలిగేటి అనిల్ కుమార్ గోపి రాజారెడ్డి, తురుగా శ్రీధర్ రెడ్డి, బత్తిని నాగరాజు, రాకేష్ నాయక్, కొయ్యడి మైపాల్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 120 ఫిర్యాదులు

**ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వహించరాదని అధికారులకు ఆదేశాలు**

**చట్ట పరిదిలో న్యాయం చేస్తామని ప్రజలకు భరోసా -జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్**





**నంద్యాల క్రైం, జూలై 27, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఫిర్యాదిదారుల నుంచి 120 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని,నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని,ఫిర్యాదుల పట్ల అలసత్వం వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన ఫిర్యాదుల వివరాలను జిల్లా ప్రధాన కార్యాలయానికి అందజేయాలన్నారు.

## లైబ్రరీ ఉద్యోగుల జీతాలు, పెన్షన్ల చెల్లింపులకు ప్రాధాన్యత ఇవ్వాలి

**ప్రతి నెలా సెస్ నిధులు క్రమం తప్పకుండా జమ చేయాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




**నంద్యాల బ్యూరో, జూలై 27 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలోని ప్రజా గ్రంథాలయాల నిర్వహణ, గ్రంథాలయ ఉద్యోగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో అర్జీల స్వీకరణ అనంతరం వివిధ అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డిఆర్ఓ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లైబ్రరీ సెస్ నిధులు సకాలంలో జమ కాకపోవడం వల్ల గ్రంథాలయ ఉద్యోగులకు జీతాలు, పదవీ విరమణ పొందిన సిబ్బందికి పెన్షన్లు చెల్లించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. గ్రంథాలయ సెస్ బకాయిలను ప్రతి నెలా క్రమం తప్పకుండా జమ చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని మున్సిపాలిటీల నుంచి ప్రజా గ్రంథాలయాలకు ఇంకా రూ.5.08 కోట్ల లైబ్రరీ సెస్ బకాయిలు రావాల్సి ఉందని తెలిపారు. అలాగే గ్రామ పంచాయతీల నుంచి రూ.1.31 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉండగా, జిల్లావ్యాప్తంగా మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు కలిపి మొత్తం రూ.6.39 కోట్ల సెస్ బకాయిలు చెల్లించాల్సి ఉందని వెల్లడించారు. నంద్యాల మున్సిపాలిటీ నుంచి రూ.2.99 కోట్లు, నందికొట్కూరు నుంచి రూ.1.39 కోట్లు, ఆత్మకూరు నుంచి రూ.57 లక్షలు, ఆళ్లగడ్డ నుంచి రూ.14 లక్షలు, బేతంచెర్ల నుంచి రూ.6.19 లక్షలు బకాయిలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు లైబ్రరీ సెస్‌కు సంబంధించిన ఫైళ్లను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే ప్రాసెస్ చేసి, సంబంధిత గ్రంథాలయ ఖాతాలకు నిధులను జమ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇకపై ప్రతి నెలకు సంబంధించిన సెస్‌ను అదే నెలలో తప్పనిసరిగా విడుదల చేసి, బకాయిలు పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నెల నుంచి ఇప్పటివరకు రూ.2.48 కోట్ల రూపాయల లైబ్రరీ సెస్‌ను విడుదల చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.

## నంద్యాలలో జూలై 30న మెగా జాబ్ మేళా

**16 ప్రముఖ ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు**

**నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




**నంద్యాల బ్యూరో, జూలై 27 (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీ ఎస్ ఎస్ డి సి) ఆధ్వర్యంలో నంద్యాల నియోజకవర్గంలోని పీఎస్సీ & కేవీఎస్సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నంద్యాలలో ఈ నెల జూలై 30న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో మెగా జాబ్ మేళా, ఇండియా స్కిల్స్ కాంపిటీషన్స్ ప్రచార కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అండ్ స్కిల్ ఆఫీసర్ సోమ శివారెడ్డి, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి వి. శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మెగా జాబ్ మేళాలో 16 ప్రముఖ ప్రైవేట్ సంస్థలు పాల్గొని అభ్యర్థుల ఎంపిక చేపట్టనున్నట్లు తెలిపారు. స్నైడర్ ఎలక్ట్రిక్ ప్రైవేట్ లిమిటెడ్, డిక్సన్ టెక్నాలజీస్, పిట్టి ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, ఏథర్, కియా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హిల్టన్ టొబాకో ప్రైవేట్ లిమిటెడ్, అపోలో ఫార్మసీ, టాటా ఎలక్ట్రానిక్స్, ముత్తూట్ మైక్రోఫిన్, అల్లైడ్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్, ఎల్ అండ్ టీ కన్స్ట్రక్షన్, పసిఫిక్ ఇంజినీరింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎస్-ఎస్‌కే బిజినెస్ ప్రైవేట్ లిమిటెడ్, సుజల పైప్స్, హెటెరో ల్యాబ్స్, ఉషా ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థల ప్రతినిధులు పాల్గొంటారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో 10వ తరగతి, ఐటీఐ, డిప్లొమా, ఇంటర్మీడియట్, డిగ్రీ, బీటెక్, బి.ఫార్మసీ, డి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ, పీజీ పూర్తి చేసిన అభ్యర్థులు పాల్గొనడానికి అర్హులని తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ అర్హతలకు అనుగుణంగా ఉద్యోగాలను పొందాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జాబ్ మేళాకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 9182217075, 8297812530 నంబర్లను సంప్రదించవచ్చని, అలాగే నైపుణ్యం ఆన్లైన్లో వెబ్‌సైట్ ద్వారా కూడా సమాచారం పొందవచ్చని తెలిపారు.

# నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏఆర్ సిబ్బంది కొరకు ప్రత్యేక దర్బార్

**పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు**

**పోలీస్ శాఖలో క్రమశిక్షణ కలిగి ఉండాలి**

**బాధ్యతారాహిత్యంపై జీరో టాలరెన్స్...విధుల పట్ల అంకితభావం చూపాలి**

**స్పెషల్ పార్టీ సిబ్బందికి ఉచితంగా యూనిఫామ్, బూట్లు, క్యాప్ పంపిణీ**

**జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్**






**నంద్యాల క్రైం, జూలై 26, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా సాయుధ బలగాల పోలీస్ సిబ్బందికి సంబంధించిన ప్రత్యేక దర్బార్‌ను జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) శ్రీ సునీల్ షోరాణ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది తమ వృత్తిపరమైన సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. దర్బార్‌లో పోలీస్ సిబ్బంది ఇంక్రిమెంట్లు, బదిలీలు, సీనియార్టీ, టీఏ బిల్లులు, సాయుధ బలగాల విభాగానికి అవసరమైన మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై తమ సమస్యలను వివరించారు. వాటన్నింటినీ సానుకూలంగా పరిశీలించి, దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఫీల్డ్ డ్యూటీలో ఉన్న సిబ్బంది శాంతిభద్రతల పరిరక్షణలో మొదటి వరుసలో ఉంటారని, కాబట్టి ప్రతి ఒక్కరూ అత్యంత జాగ్రత్తగా, కష్టపడి, నిబద్ధతతో పనిచేయాలని స్పష్టం చేశారు. పోలీస్ సిబ్బంది చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, వాటి వల్ల ఉద్యోగ భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని,డ్యూటీ సమయంలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడంపై 'జీరో టాలరెన్స్' విధానం అమలులో ఉంటుందని తెలిపారు. తెలిసి చేసే వాటికి క్షమాపణలు ఉండవని, కఠిన చర్యలు తప్పవని,పోలీస్ శాఖకు చెడ్డపేరు తీసుకుని వచ్చేలా ప్రవర్తిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ముఖ్యంగా ఖైదీల ఎస్కార్ట్ డ్యూటీలలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ ఉద్యోగి తన వృత్తిలో నైపుణ్యాన్ని పెంపొందించుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. పోలీస్ సిబ్బంది తమ సమస్యలను ప్రత్యేక దర్బార్‌లో మాత్రమే కాకుండా, అవసరమైతే నేరుగా తనను కూడా సంప్రదించి తెలియజేయవచ్చని, వాటి పరిష్కారానికి అన్ని విధాలా కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో పాటు జిల్లా స్పెషల్ పార్టీ పోలీసులకు ఉచితంగా యూనిఫామ్, జంగిల్ షూస్, క్యాప్ మొదలగునవి పంపిణీ చేయడం జరిగింది. పోలీస్ వ్యవస్థ గౌరవాన్ని పెంపొందించేలా ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఖాదర్ భాష, ఏఆర్ అడిషనల్ ఎస్పీ చిన్నికృష్ణ, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, పరిపాలన విభాగం నుండి వీరన్న, ఖాదర్ వలి, కవిత, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు బాబు, విజయ్, సురేష్, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అమృత్ 2.0 పథకంతో నంద్యాల తాగునీటి రంగానికి కొత్త ఊపిరి

**రూ.211 కోట్లతో మూడు కీలక అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**నంద్యాల భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సమగ్ర మౌలిక వసతుల కల్పన**

**రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్**



**నంద్యాల బ్యూరో, జూలై 27 (రిపబ్లిక్ న్యూస్):** అమృత్ 2.0 పథకం ద్వారా నంద్యాల పట్టణంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ తెలిపారు. సోమవారం నంద్యాల పట్టణంలోని మహానంది రోడ్డులోని హెడ్ వాటర్ వర్క్స్ ఆవరణలో అమృత్ 2.0 పథకం కింద రూ.38.75 కోట్ల వ్యయంతో 16 ఎంఎల్‌డీ సామర్థ్యంతో నిర్మించనున్న సమగ్ర తాగునీటి శుద్ధి కర్మాగారం (డబ్ల్యూ టి పి) నిర్మాణ పనులకు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అందించిన సహకారంతో అమృత్ 2.0 పథకం ద్వారా నంద్యాల పట్టణానికి అత్యంత కీలకమైన తాగునీటి మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం ఆనందదాయకమన్నారు. వెలుగోడు రిజర్వాయర్‌లో ప్రస్తుతం 1.7 టీఎంసీల నీటి నిల్వ ఉండటంతో భూగర్భ జలాలు కొంత మేర రీచార్జ్ అవుతున్నాయని తెలిపారు. అయితే ఎల్‌నినో ప్రభావం కారణంగా జిల్లాలో నీటి కొరత పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్నందున రైతులు వరి వంటి అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. జిల్లాలో భూగర్భ జలాల పరిరక్షణ, చెరువుల పునరుద్ధరణ, నీటి సంరక్షణ చర్యలను సమర్థవంతంగా అమలు చేసినందుకు గాను దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ "మన్ కీ బాత్" కార్యక్రమంలో నంద్యాల జిల్లాను ప్రశంసించడం జిల్లాకు గర్వకారణమన్నారు. అదే సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి కృషిని ప్రధానమంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించడం జిల్లా యంత్రాంగం సమిష్టి పనితీరుకు లభించిన జాతీయ స్థాయి గుర్తింపుగా అభివర్ణించారు. ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "సూపర్ సిక్స్" పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, మంత్రి చేతుల మీదుగా నంద్యాల నియోజకవర్గంలో మొత్తం రూ.211 కోట్ల అంచనా వ్యయంతో మూడు ప్రధాన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఇందులో రూ.3.50 కోట్లతో చిన్న చెరువు పునరుజ్జీవన ప్రాజెక్టు, రూ.169.67 కోట్లతో 32 ఎంఎల్‌డీ సామర్థ్యంతో మురుగు నీటి శుద్ధి కర్మాగారం (ఎస్ టి పి) రూ.38.75 కోట్లతో 16 ఎంఎల్‌డీ సామర్థ్యంతో మంచి నీటి శుద్ధి కర్మాగారం (ఔూ) నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయిన అనంతరం నంద్యాల పట్టణ ప్రజలకు భవిష్యత్తులో తాగునీటి సమస్య లేకుండా స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అలాగే మురుగు నీటిని శాస్త్రీయ పద్ధతిలో శుద్ధి చేసి పర్యావరణానికి అనుకూలంగా విడుదల చేయడం ద్వారా డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. చిన్న చెరువు పునరుజ్జీవనంతో పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలమట్టం పెరిగి నీటి వనరులు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు. ఇంజనీరింగ్ శాఖల సమన్వయంతో ఈ మూడు ప్రాజెక్టులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులోపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహకారం అందించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, అలాగే ప్రత్యేక చొరవ తీసుకున్న మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్‌కు జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి



**ఫిర్యాదుదారుల సంతృప్తే అధికారుల పనితీరుకు కొలమానం**

**పిజిఆర్ఎస్ కు 404 ప్రజా దరఖాస్తులు**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**

**నంద్యాల బ్యూరో, జూలై 27 (రిపబ్లిక్ న్యూస్):** ప్రజల నుంచి అందుతున్న పీజీఆర్ఎస్ అర్జీలను కేవలం ఆన్‌లైన్‌లో నమోదు చేసి ముగించడం కాకుండా, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారులతో వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డిఆర్ఓ రామునాయక్, పిజిఆర్ఎస్ నోడల్ ఆఫీసర్ ఉమామహేశ్వరి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా అధికారులు బాధ్యతగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలన్నింటి వెలుపల పీజీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ పోస్టర్లు, క్యూ ఆర్ కోడ్‌లు ప్రజలకు స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలని సూచించారు. అర్జీదారులు క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ ఫిర్యాదుల పరిష్కారంపై అభిప్రాయం తెలియజేసే విధంగా విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. ఫీడ్‌బ్యాక్ ప్రశ్నావళిలో అధికారి ప్రవర్తన, మర్యాద, నిబంధనల ప్రకారం వ్యవహరించారా, ఎలాంటి బెదిరింపులు లేదా అవినీతికి పాల్పడలేదా, సరైన సమాచారం, ఎండోర్స్‌మెంట్ ఇచ్చారా, సమస్య పరిష్కారంపై ఎంత మేర సంతృప్తి చెందారనే అంశాలు ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. అర్జీలను యాంత్రికంగా క్లోజ్ చేయకుండా బాధితుడి స్థానంలో నిలబడి సానుభూతితో సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీల పరిష్కారం చేసే క్రమంలో జాప్యం వహించకుండా బియాండ్ ఎస్-ఎల్ఏ వెళ్లేంత వరకూ ఎదురుచూడకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. రీ-ఓపెన్ అయిన





పిటిషన్ల విషయంలో అధికారులు కేవలం నివేదికలు సమర్పించడం కాకుండా, ఫిర్యాదుదారులను నేరుగా పిలిపించి సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. భూసేకరణ, సబ్‌డివిజన్, ఆక్రమణలు వంటి సంక్లిష్ట సమస్యలను విడివిడిగా విశ్లేషించి దశలవారీగా పరిష్కరించాలని తెలిపారు.

**రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 199 అర్జీల స్వీకరణ**

భూ సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా పరిష్కరించే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తంగా 199 దరఖాస్తులు స్వీకరించగా వాటిలో రెవెన్యూ, గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి 4, అడంగల్ సవరణలకు సంబంధించినవి 13, చుక్కల భూముల క్రమబద్ధీకరణ, 22-ఎ భూములకు సంబంధించినవి 25, అసైన్డ్ భూములు, భూ ఆక్రమణలకు సంబంధించినవి 50, రెవెన్యూ కోర్టు విచారణలు/ఆర్ఓఆర్‌కు సంబంధించినవి 43, సర్వే, రీ-సర్వేలకు సంబంధించినవి 54, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించినవి 10గా ఉన్నాయని కలెక్టర్ వివరించారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు**

1) బనగానపల్లె మండలానికి చెందిన ఎస్.ఎం. బాషా తాను భారత సైన్యంలో సేవలందించినందుకు గాను ప్రభుత్వం 2012లో గులాం అలియాబాద్ గ్రామ పరిధిలోని సర్వే నెం.171/1లో 3.68 సెంట్లు, సర్వే నెం.175/3లో 2.08 సెంట్ల వ్యవసాయ భూమిని కేటాయించిందని తెలిపారు. అప్పటి నుంచి ఆ భూమిని సాగు చేసుకుంటున్నానని, అయితే తన పేరుపై రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ప్రయత్నించగా ఆ భూమి 22-ఎ నిషేధ జాబితాలో ఉన్నట్లు తెలిసిందని పేర్కొన్నారు. కావున సదరు భూమిని 22-ఎ నిషేధ జాబితా నుంచి తొలగించి, ఎన్ఓసీ (ఎన్ ఓ సి) మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు.

2)పాములపాడు మండలం చెల్లిమిల్ల గ్రామానికి చెందిన జె. విజయమ్మ చెల్లిమిల్ల గ్రామ పొలిమేరలోని సర్వే నెం.145/ఎ1లో 1.98 సెంట్ల వ్యవసాయ భూమిని తాము సాగు చేసుకుంటున్నామని తెలిపారు. అయితే తమకు తెలియకుండా ఆ భూమిని ఆన్‌లైన్ రికార్డుల్లో నమోదు చేశారని పేర్కొంటూ, దీనిపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు అందజేశారు.

3)రుద్రవరం మండలం నరసాపురం గ్రామానికి చెందిన ఖానాల పుల్లయ్య తనకు సర్వే నెం.615/2ఎలో 4 ఎకరాల పట్టా భూమి ఉందని తెలిపారు. అయితే సదరు భూమి ఆన్‌లైన్ రికార్డుల్లో ప్రభుత్వ భూమిగా నమోదైందని పేర్కొంటూ, ప్రభుత్వ భూముల జాబితా నుంచి తొలగించి పట్టా భూమిగా నమోదు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com